సాక్షి 24|7
చిత్తూరు
శుక్రవారం 5-1-2018


సదుం మండలం మిట్టపల్లె వద్ద జగన్‌మోహన్‌రెడ్డికి తన గోడు చెప్పుకుంటున్న అవ్వ

పల్లె పులకింత...


ఊటుపల్లె వద్ద అక్కా చెల్లెళ్లకు నవరత్నాల గురించి వివరిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

చుట్టూ జనం. రోడ్డు నిండా పోటెత్తిన అభిమానులు. మధ్యలో జగన్‌మోహన్‌రెడ్డి. ఓ వైపు స్వాగతం పలుకుతూ మహిళల హారతులు, మరో వైపు అన్నతో కరచాలనానికి పోటీ పడుతూ యువకులు, నడవలేని స్థితిలో కూడా రాజన్న బిడ్డను ఆశీర్వదించాలని వస్తున్న వృద్ధులు. ఒక్క మాటలో చెప్పాలంటే... చిన్నారుల నుంచి పండు ముదుసలి వరకూ జగన్‌ను చూసేందుకు కదలి వస్తున్నారు. జనాభిమానం మధ్య జగన్ 'బందీ'అవుతున్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా గురువారం కలికిరి మండలం దాటుకుని పుంగనూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన విపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలు, పార్టీ అభిమానులు బ్రహ్మరథం పట్టారు. చెక్కభజనలు, కోలాట నృత్యాలు, బళ్లారి డ్రమ్ముల మోతలతో సదుం వెళ్లే రోడ్డు హోరెత్తిపోయింది. సాక్షి ప్రతినిధి, తిరుపతి

2 7 8 9 కిలోమీటర్లు

పరిహారమాయే

- అపోలో టైర్ల కర్మాగార భూనిర్వాసితులు ఆందోళన
- పరిహారానికి 'రెవెన్యూ' మెలికలు
- రెండు విడతల్లో 40 మందికిపైగా దక్కని పరిహారం
- 3వ విడత బాధితులకు మొండిచేయి
- రైతుల మాట పక్కనబెట్టి 9న సీఎంతో భూమిపూజకు సన్నాహాలు

3లో


రికార్డులు చేతపట్టుకుని నిరసన తెలుపుతున్న వీకేఆర్‌వై కాలనీ గిరిజనులు (ఫైల్)

వారంతా రెక్కాడితే డొక్కాడని నిరుపేదలు. గతంలో ప్రభుత్వమిచ్చిన డీకేటీ పట్టాల భూములే ఆధారం. వాటినే సాగుకు అనుకూలంగా మార్చుకుని బతుకుతున్న బడుగుజీవులు. వీరి డీకేటీ భూములను ఇప్పుడు టీడీపీ సర్కారు లాగేసుకుంది. పరిశ్రమలొస్తాయని..పరిహారమిస్తామని చెప్పేసరికి వీరంతా హతాశులయ్యారు. 9న సీఎం చంద్రబాబు భూమిపూజ చేయనున్న అపోలో టైర్ల కంపెనీకి వీరి భూములను కేటాయించేశారు. కానీ పరిహారం మాత్రం చాలామందికి చెల్లించకపోవడంతో లబోదిబోమంటున్నారు.

కన్నీటి సేద్యం..!

- అన్నదాతను చుట్టుముడుతున్న కష్టాలు
- జిల్లాలో తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- పట్టనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం

6లో

గత అర్జీల మాటేమిటి?

- జన్మభూమి సభల్లో అడుగడుగునా నిరసనలు, నిలదీతలు
- సమాధానం చెప్పలేక తల పట్టుకుంటున్న అధికారులు


3లో

అబద్ధాలపై పేటెంట్ హక్కు చంద్రబాబుదే

పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పీలేరు :

అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సాటిలేదని, ఆ పేటెంట్ హక్కు ఆయనదేనని వైఎస్సార్ సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. రైతులకు, డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు అబద్ధపు హామీలు ఇచ్చి సీఎం కుర్చీ దక్కించుకున్నారని, అధికారం దక్కాక హామీలను తుంగలో తొక్కి మోసపు మాటలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని విమర్శించారు. గురువారం ఆయన కలికిరి మండలం కే.కొత్తపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు జిల్లాలో మంచి స్పందన వస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల కష్టాలను ఆయన నేరుగా తెలుసుకుంటున్నారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు, నిరుద్యోగులు తమ సమస్యలను చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు. జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేయడానికి, చంద్రబాబు నాయుడును సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపల్లె జెడ్పీటీసీ సభ్యుడు జి.జయరామచంద్రయ్య, పీలేరు మండల కో–ఆప్షన్‌సభ్యుడు ఎస్.హబీబ్‌బాషా, నాయకులు వెంకట్రమణారెడ్డి, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.



'ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి'

మదనపల్లె క్రైం: తనను అకారణంగా కొట్టిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని బి.కొత్తకోటకు చెందిన హుస్సేన్‌ఖాన్ కొడుకు పి.అంజాద్‌ఖాన్(36) బుధవారం విలేకరుల ఎదుట వాపోయాడు. తాను బి.కొత్తకోటకు చెందిన ఖలీల్ అహ్మద్ వాహనం డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. తప్పు చేయకపోయినా ఓ పార్టీ నేతల మాటలు విని బి.కొత్తకోట ఎస్‌ఐ మల్లికార్జున తనను మంగళవారం రాత్రి వరకు స్టేషన్‌లోనే ఉంచి కొట్టారని తెలిపారు. ఆయనపై జడ్జికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దీనిపై ఎస్‌ఐ మల్లికార్జున వివరణ ఇస్తూ అంజాద్‌ఖాన్ జనవరి 1న జమీర్‌పై కొడవలితో దాడి చేశాడన్నారు. 307 కింద కేసు నమోదు చేశామని, విచారించడానికే స్టేషన్‌కు పిలిపించామని, దాడి చేయలేదని అన్నారు.

పల్లె పులకింత...

- పుంగనూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర
- ఘన స్వాగతం పలికిన ప్రజలు, అభిమానులు
- కొత్తపల్లి క్రాస్‌లో సర్వమత ప్రార్థనలు
- కుప్పం కేడర్‌లో ఉత్సాహాన్ని నింపిన జగన్

సాక్షి ప్రతినిధి, తిరుపతి :

గురువారం ఉదయం 8.30 గంటలకు కలికిరి బస నుంచి బయటకు వచ్చిన వైఎస్ జగన్ తన కోసం చూస్తున్న పుంగనూరు, పీలేరు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నారాయణస్వామితో మాట్లాడారు. ఆ పక్కనే ఉన్న రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌లను పలకరించి పాదయాత్రకు ఉపక్రమించారు. ఎదురొచ్చిన వికలాంగుడు పసుపులేటి గణేష్ విన్నపాన్ని విని సమస్య పరిష్కరించాలని ఎంపీ మిథున్‌రెడ్డికి చెప్పారు. పాదయాత్ర రోడ్డుమీదకు ఎక్కగానే భారీ సంఖ్యలో మహిళలు ఎదురొచ్చి రకరకాల సమస్యలను ఏకరువు పెట్టారు. నిర్మల అనే మహిళ తన కుమార్తె సంధ్య లివర్ వ్యాధితో సతమతమవుతుందని, వైద్యం కోసం సాయం చేయమని ప్రాధేయపడింది. పార్టీ అధికారంలోకి రాగానే ఉచితంగా వైద్య సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కలికిరి, అసిపిరెడ్డిగారిపల్లి, కొత్తపల్లి క్రాస్, కరెవాండ్లపల్లి, ఊటుపల్లిక్రాస్, మిట్టపల్లిల్లో పాదయాత్ర సంబరంగా సాగింది.


కొత్తపల్లి వద్ద వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి తమ సమస్యలను వివరిస్తున్న విద్యా వలంటీర్, చిత్రంలో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


కాలికి గాయమైనా పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కొత్తపల్లి క్రాస్‌లో అపూర్వ స్వాగతం...

పుంగనూరు నియోజకవర్గంలో ప్రవేశించే కొత్తపల్లి క్రాస్ దగ్గర వైఎస్ జగన్‌కు ఘనస్వాగతం లభించింది. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు పార్టీ నేతలు పెద్దిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి ఎదురేగి కరచాలనం చేసుకుని ఆహ్వానించారు. సర్వమత ప్రార్థనలు జరిపారు. బెంగళూరు నుంచి వచ్చిన వేదపండితులు గాలి ఆంజనేయస్వామి ప్రసాదాన్ని వైఎస్ జగన్‌కు అందజేశారు. వేలాది మంది అభిమానులు వెంట రాగా పాదయాత్ర పెద్దూరు వరకూ సాగింది.

పాదయాత్రలో పాల్గొన్నది వీరే....

గురువారం పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల్లోని పాదయాత్రల్లో వైఎస్ జగన్‌తో పాటు పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య, తలశిల రఘురాం, జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, పలమనేరు ఇన్‌చార్జి రాకేశ్‌రెడ్డి, పెదిరెడ్డి సుధీర్‌రెడ్డి, కోకోకోలా సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుప్పం కేడర్‌లో ఉత్సాహం..

కుప్పం నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చంద్రమౌళి నేతృత్వంలో వచ్చిన వేలాది మంది పార్టీ నేతలు, కార్యకర్తలనుద్దేశించి వైఎస్ జగన్ ప్రసంగించారు. కుప్పం కేడర్‌లో ఉత్సాహాన్ని నింపారు. వైఎస్సార్‌సీపీ గెలుపు కుప్పం నుంచే ప్రారంభం కావాలని, ఇందు కోసం ప్రతి ఒక్కరూ బాబు మోసాలను ఊరూరా ప్రచారం చేయాలన్నారు. కుప్పంలో సమన్వయకర్త చంద్రమౌళి గెలిస్తే తన కేబినెట్‌లో అవకాశం కల్పిస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు. నాలుగేళ్ల కాలంలో కుప్పానికి బాబు చేసిందేమిటో చెప్పాలన్నారు. బీసీలు ఎక్కువగా ఉన్న కుప్పంలో పోటీ చేసి తనకు బీసీలపై ఎంతో ప్రేమ ఉన్నట్లు కపట ప్రేమను చూపడాన్ని గుర్తించాలన్నారు.

ప్రస్తుతం ప్రజా సంకల్ప యాత్ర ద్వారా కుప్పానికి రాలేకపోతున్నానని, బస్సు యాత్ర ద్వారా ప్రతి మండలంలోనూ పర్యటిస్తానన్నారు. ఈ సందర్భంగా పార్టీ సమన్వయకర్త చంద్రమౌళిని వైఎస్ జగన్ అభినందించారు. ఓటమి చెందిన తరువాత కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తు చేశారు.

బతికుండగానే చంపేశారు

రెండేళ్లుగా పింఛన్ కోసం పడిగాపులు

వెదురుకుప్పం: అధికారుల నిర్లక్ష్యం వృద్ధురాలికి శాపంగా మారింది. ఆమె బతికి ఉండగానే చంపేశారు. రికార్డుల్లో చనిపోయినట్లు నమోదు చేసి రెండేళ్లుగా పింఛన్ లేకుండా చేశారు. బాధితురాలి కథనం మేరకు.. మండలంలోని ఇనాంకొత్తూరు పంచాయతీ జీటీ కండ్రిగ గ్రామానికి చెందిన గంగిరెడ్డి భార్య పుత్తూరు లక్ష్మమ్మ(62) వైఎస్ఆర్ అభయ హస్తం (పాలసీ నంబర్ : 01104308008130100109) కింద ప్రతినెలా రూ.500 పింఛన్ పొందుతుండేది. 2015 మే నుంచి ఎన్టీఆర్ భరోసా కింద ప్రతినెలా రూ.1000 తీసుకునేది. 2016జనవరి వరకు ఇచ్చిన అధికారులు తర్వాత ఆపేశారు. ఫిబ్రవరి నుంచి పింఛన్ ఆపేశారు. దీనిపై ఆరా తీస్తే రికార్డుల్లో ఆమె చనిపోయినట్లు ఉందని తెలిసింది. అప్పటి నుంచి అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకపోయింది. బతికి ఉన్నట్లు వైద్యుడు వద్ద ధ్రువీకరణ పత్రం తెచ్చి ఎంపీడీఓ రాజశేఖర్‌రెడ్డికి సమర్పించారు. పరిశీలించిన ఆయన పింఛన్ పునరుద్ధరించాలని డీఆర్‌డీఏ పథక సంచాలకుడిని ఆదేశించారు. లాభం లేకపోయింది. గురువారం ఇనాంకొత్తూరు జన్మభూమి సభలో అధికారులకు ఫిర్యాదు చేసింది. ఆన్‌లైన్‌లో పేరు ఉందని, పింఛన్ మంజూరైతే డబ్బులు ఇస్తామని చెప్పడంతో ఆమె ఉసూరుమంది.


పింఛన్ కోసం ఎదురుచూస్తున్న లక్ష్మమ్మ

గత అర్జీల మాటేమిటి?

- జన్మభూమి కార్యక్రమంలో అడుగడుగునా నిరసనలు, నిలదీతలు
- సమాధానం చెప్పలేక తల పట్టుకుంటున్న అధికారులు, నాయకులు



మదనపల్లె మండలం కొత్తవారిపల్లిలో పింఛన్ల కోసం వృద్ధుల ధర్నా

➡ మదనపల్లె మండలం కొత్త వారిపల్లె జన్మ భూమి సభలో పింఛన్లు మంజూరు చేయలేదంటూ వృద్ధులు ధర్నా చేశారు.



బీటీ కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం నిరసనలు, నిలదీత మధ్య సాగుతోంది. కొత్తగా అర్జీలు అడుగుతున్న అధికారులు, నాయకులను గత అర్జీల మాటేమిటని జనం నిలదీస్తున్నారు. సమాధానం చెప్పలేక తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలో సభలను తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల జనం లేకపోవడంతో పూర్తిగా రద్దు చేస్తున్నారు. జిల్లాలో జన్మభూమి సభల తీరుతెన్నులపై వివరాలు..

➡ 'ప్రతి పనికీ అధికారులు లంచం అడుగుతున్నారు సార్. హౌసింగ్ డీఈ ఏకంగా టీడీపీ నాయకురాలినైన తన ఎదుటే ఇళ్ల మంజూరుకు రూ.30 వేలు లంచం అడిగాడు' అంటూ మంత్రి అమరనాథరెడ్డి పాల్గొన్న సభలో టీడీపీ పట్టణ మహిళాధ్యక్షురాలు పులి మహాలక్ష్మి చెప్పుకొచ్చింది. ఈ హఠాత్పరిణామానికి సభలోని వారంతా కంగుతిన్నారు. గురువారం మదనపల్లె బీటీ కళాశాల గ్రౌండ్స్‌లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. సభకు జనం లేకపోవడంతో బీటీ కళాశాల యాజమాన్యం విద్యార్థులను బలవంతంగా పంపింది. యాజమాన్యం తీరుకు నిరసనగా విద్యార్థులు రోడ్డుపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.

➡ చిన్నగొట్టిగల్లు మండలంలో పింఛన్లు, ఇళ్ల కోసం ప్రజలు అధికారులను నిలదీశారు. దిగవూరు, ఎగవూరు పంచాయతీల్లో పింఛన్లు, ఇళ్లు ఇవ్వలేదని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి, సమస్యలుంటే అర్జీల రూపంలో ఇవ్వాలని సర్ధిచెప్పారు. ఆగ్రహానికి గురైన మహిళలు 'ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదు.. మీరే సభలు జరుపుకోండి' అంటూ వెళ్లిపోయారు.

➡ **ఏర్పేడు మండలం మాధవమాల, పాత వీరాపురం, అంజిమేడు, ఇసుకతాగేలి గ్రామాల్లో జన్మభూమి సభల్లో సమస్యలు పోటెత్తాయి. పూతలపట్టు-నాయుడుపేట రోడ్డు నుంచి పాత వీరాపురం వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులు ఎందుకు చేపట్టలేదని ఎంపీటీసీ చెంబేటి మునిరత్నంరెడ్డి అధికారులను నిలదీశారు. వర్షమొస్తే మురుగునీరు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని మండిపడ్డారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు, పక్కా ఇళ్లు టీడీపీ కార్యకర్తలకే అందజేస్తున్నారన్నారు.**



➡ **శ్రీరంగరాజపురం మండలం డికె మర్రిపల్లి, కటికపల్లి, కొత్తపల్లి పంచాయతీల్లో 10 గంటలకు రావాల్సిన అధికారులు 11.30 గంటలకు హాజరయ్యారు. రైతులు మణి, అమసయ్య, గుర్రమ్మ, రాధ మాట్లాడుతూ రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, ఇందిరమ్మ గృహాల్లో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగలేదని మండిపడ్డారు.**

➡ గుర్రంకొండ మండలం కండ్రిగలో ఉదయం 11.30 గంటలు దాటినా ప్రజలు గ్రామసభకు రాలేదు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంత ఒక్కరే పాల్గొన్నారు. మధ్యాహ్నం పైన వచ్చిన ఒకరిద్దరి వద్ద ఆమె అర్జీలు తీసుకుని మమ అనిపించారు.

➡ **చంద్రగిరి మండల పరిధిలోని ఐతేపల్లి, అగరాల, పులిత్తివారిపల్లి, ఏజీ.పల్లి గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. తనకు ఇల్లు మంజూరు చేస్తున్నట్లు స్వయాన చంద్రబాబు పత్రం అందజేసినా ఇంతవరకు దిక్కులేదని చాకలి కృష్ణయ్య అనే వ్యక్తి సదరు పత్రాన్ని అధికారులకు చూపించారు. గత జన్మభూమిలో 42 మంది రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోగా ఎనిమిది మందికి, 32మంది పింఛన్లకు దరఖాస్తు చేసుకోగా 14 మందికి ఇవ్వడమేమిటని మహిళలు నిలదీశారు.**

➡ తిరుపతి రూరల్ మండలం తనపల్లి, కుంట్రపాకం, తిరుచానూరు పంచాయతీల్లో గతంలో ఇచ్చిన అర్జీలను పరిష్కరించకపోవడంపై సర్పంచ్ మునిలక్ష్మి, ఎంపీటీసీ మురళీమోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు హరినాథరెడ్డి, సహదేవరెడ్డి, నాగరాజుతో పాటు ప్రజలు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు.

➡ చిత్తూరు 12, 13, 14, 15, 16, 48 వార్డుల్లో సభలు జనం లేక వెలవెలబోయాయి. 12వ వార్డులో ఒక వ్యక్తి అధికారుల తీరును ఎండగట్టాడు. ప్రతి జన్మభూమికి ఒక చట్టం తెస్తే ఎన్నిసార్లు అర్జీలు ఇవ్వాలని నిలదీశారు.

➡ సత్యవేడు మండలం కొత్తమారికుప్పం జన్మభూమి గ్రామ సభలో జనం లేకపోవడంతో పాఠశాల విద్యార్థులను కూర్చోపెట్టారు.

విద్యార్థుల ఉన్నతే ధ్యేయం

- నేడు సిద్ధార్థ కళాశాలలో ఐఏపీ ప్రారంభం
- సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ అశోకరాజు వెల్లడి



మాట్లాడుతున్న కే.అశోక్ రాజు

తిరుపతి ఎడ్యుకేషన్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి చేర్చడమే తమ ధ్యేయమని పుత్తూరులోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కొండూరు అశోకరాజు తెలిపారు. తిరుపతిలోని హోటల్ గ్రాండ్ రిడ్జ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రతి ఏటా 6 లక్షల మంది ఇంజినీర్లు బయటకు వస్తున్నారని తెలిపారు. వారిలో 10 శాతం మందికే ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. శాస్త్రీయ పద్ధతిలో విద్యాబోధన అందించాలనే లక్ష్యంతో టెక్నో కమర్షియల్ విద్యావ్యవస్థకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే తమ విద్యాసంస్థలో శుక్రవారం ఇండస్ట్రీ అకడమియా పార్ట్‌నర్‌షిప్ (ఐఏపీ)ని ప్రారంభించనున్నట్టు వివరించారు. ఇందులో భాగంగా 30 కంపెనీలు తమ విద్యాసంస్థలో కార్యకలాపాలు నిర్వహించనున్నాయని తెలిపారు. తద్వారా విద్యార్థులు చదువుకుంటూనే పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు నేర్చుకుంటారని తెలిపారు. కళాశాల ఆవరణలో ఇంటర్నేషనల్ ఇంకుబేషన్ సెంటర్ ద్వారా రెండు కంపెనీలను స్థాపించామని, భవిష్యత్తులో 5 కంపెనీలు స్థాపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్, ఐఐటీ రూర్కి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ పికె.గోష్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అకడమిక్ డైరెక్టర్ సంగమేశ్వరరాజు పాల్గొన్నారు.

సీకాంలో కామర్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం



సమావేశంలో పాల్గొన్న అధికారులు

యూనివర్సిటీ క్యాంపస్: సీకాం డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కామర్స్ ఎగ్జిబిషన్‌ను గురువారం ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆర్.కె అనురాధ ప్రారంభించారు. 'టూర్ దే కామర్స్ 2.0' పేరుతో నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్ 4 రోజులు ఉంటుంది. ఆమె మాట్లాడుతూ ఎగ్జిబిషన్ల వల్ల విద్యార్థుల్లో పోటీతత్త్వం పెరుగుతుందని, పారిశ్రామిక రంగంలో రాణించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ మాజీ వీసీ మురళి, ఆంధ్రా బ్యాంక్ డీజీఎం గణపతిరావు, విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి, సీకాం చైర్మన్ సురేంద్రనాథ్‌రెడ్డి, డైరెక్టర్ ప్రణీత్ స్వరూప్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎగ్జిబిషన్

ఈ ఎగ్జిబిషన్‌లో ప్రాడెక్ట్ డెవలప్‌మెంట్ సైకిల్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, వినియోగదారుల హక్కులు, జీఎస్‌టీ, రూపాయి విలువ, నాణేల ప్రదర్శన చేపట్టారు. దీనికి ఆంధ్రాబ్యాంక్ ఆర్థిక సహాయం అందించింది. రాయలసీమ, దేశ విదేశీ నాణేలు, నోట్ల సేకరణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో 200 దేశాల నాణేలు ఉంచారు.

పరిహారమాయే



రికార్డులు చేతపట్టుకుని నిరసన తెలుపుతున్న వీకేఆర్‌వై కాలనీ గిరిజనులు (ఫైల్)

వరదయ్యపాళెం: అపోలో టైర్ల ఫ్యాక్టరీ కోసం భూములిచ్చిన రైతులు నష్టపరిహారం అందక లబోదిబోమంటున్నారు. వరదయ్యపాళెం మండలం చిన్న పాండూరు రెవెన్యూలోని సర్వే నెంబరు 44లో 374 ఎకరాల భూములున్నాయి. ఆ భూముల్లో అదే పంచాయతీలోని వీకేఆర్‌వై కాలనీ గిరిజనులకు 1992లో 126 కుటుంబాలకు 1.50 ఎకరా చొప్పున డీకేటీ పట్టాలిచ్చారు. మరో 33 కుటుంబాలకు ఎకరా చొప్పున 2009లో పట్టాలు ఇచ్చారు. 1994-1995లో రాచర్ల దళితవాడకు చెందిన మరో 90 కుటుంబాలకు ఎకరా చొప్పున పట్టాలను పంపిణీ చేశారు. ఏడాదిన్నర క్రితం అక్కడ 374 ఎకరాలను ప్రభుత్వం పారిశ్రామిక పార్కుకు కేటాయించింది. తొలిదశలో 216 ఎకరాలు, మలిదశలో మరో 54 ఎకరాలు, మూడవ విడతలో 104 ఎకరాలకు స్వాధీనం చేసుకున్నారు. పరిహారం ఎరచూపి వీకేఆర్‌వై కాలనీ గిరిజనులు, రాచర్ల దళితుల నుంచి అధికారులు డీకేటీ పట్టా పాసు పుస్తకాలను తీసేసుకున్నారు.

పరిహారం అందింది మొదటి విడతవారికే:

చిన్న పాండూరు భూములకు సంబంధించి మూడు విడతలలో భూసేకరణ జరిగినప్పటికీ మొదటి విడతలో ఏ కేటగిరికి చెందిన 117 మందికి.. సీ కేటగిరికి చెందిన 9 మందికి రూ.10,03,55,000 మంజూరయింది. వీరిలో కూడా సీ కేటగిరికి చెందిన 9 మంది ఇప్పటివరకు పరిహారం ఇవ్వకపోగా ఏ కేటగిరికి చెందిన మరో 30 మందికి వివిధ కారణాలతో పరిహారం అందలేదు.

భూమి ఒక్కటే..ఇద్దరు, ముగ్గురుకు పట్టాలు

లబ్ధిదారుల జాబితాలో కొందరు గిరిజనులు పేర్లు లేకపోవడం, పేర్లలో తేడా ఉండడం ఒకే భూమికి ఇద్దరు, ముగ్గురు లబ్ధిదారులు ఉన్నట్లు పరిహారం పంపిణీ సమయంలో బయటబడ్డాయి. పారిశ్రామిక పార్కుకు కేటాయించినది 374 ఎకరాలైతే అందులో ఉన్న పట్టాలు 450 ఎకరాలకుపైగా పంపిణీ చేశారు. రెండేళ్ల క్రితం ఓ రెవెన్యూ అధికారి సిబ్బందితో చేతులు కలిపి ఒకే భూమికి ఇద్దరి నుంచి నలుగురు వరకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసి ముడుపులు తీసుకున్న నిజాలు బయటపడినా ఇప్పటివరకు ప్రభుత్వ యంత్రాంగం వారిపై చర్యలు తీసుకోలేదు.

రికార్డులు సరిలేనందువల్లే ఆలస్యం



చిన్న పాండూరు భూములకు సంబంధించి గతంలో జరిగిన తప్పిదాల కారణంగా రికార్డులు సరిగాలేవు. ఒకే భూమికి పలు రకాలైన పట్టాలుండడం దీని కారణం. పరిహారం ఎవరికివాలన్న దానిపై లోతుగా పరిశీలిస్తున్నాం. పూర్తిస్థాయిలో విచారించాక పరిహారం పంపిణీ చేస్తాం.

-ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్

ఏ,బీ,సీ కేటగిరీల విభజన తీరిది:

భూసేకరణ సమయంలో ఎకరాకు రూ. 6.5లక్షలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం పరిహారం పంపిణీకి వచ్చేసరికి ఏబీసీ కేటగిరీలుగా విభజించి అన్యాయం చేస్తోందని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుంచి ఇప్పటివరకు ఒకరిపైనే రికార్డులుంటే ఏ కేటగిరీ అవుతుంది. ఒకే భూమిపై ఇద్దరు అంతకు మించి పట్టాలు పొందినవారు బీ కేటగిరీగా, డి నమూనా ఒకరిపైనా పట్టాదారు పాసుపుస్తకం మరొకరిపై ఉండి అనుభవం ఉన్నాసరే సీ కేటగిరీగా కేటాయించారు. వారికి వరుసగా ఎకరాకు రూ. 6.5 లక్షలు, రూ. 3.12లక్షలు, రూ. 1.62 లక్షలు చొప్పున ప్రభుత్వం పరిహారం ఇచ్చింది.

మూడవ విడత వారికి అందని పరిహారం


చిన్న పాండూరు భూములలో మూడవ విడత వారు ఏడాదిన్నరగా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసనలు, ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని బాధితులు వాపోతున్నారు. మూడవ విడతలో రాచర్ల దళితవాడకు చెందిన 100 ఎకరాలకు సంబంధించి 80 కుటుంబాలకు పరిహారం అందాల్సి ఉంది. భూసేకరణ ప్రారంభంలో సర్వే నెంబరు 44లోని 374 ఎకరాలు పారిశ్రామిక పార్కు కోసం స్వాధీనం చేసుకోనున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం ఆ భూములలో 270 ఎకరాలు అపోలో టైర్ల పరిశ్రమకి కేటాయించింది. మిగిలిన భూములు మైక్రో స్మాల్ మీడియం (ఎంఎస్‌ఎం) ఎంటర్‌ప్రైజెస్‌కు కేటాయిస్తున్నట్లు ఏపీఐఐసీ వారు చెబుతున్నారు. పరిహారం ఆలస్యానికి సవాలక్ష సాకులు చూపుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

చిత్తూరు | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

ఆయుష్ పోసేవారేరీ..?

ఆయుర్వేదం.. భారతీయ సంస్కృతి, సంప్రదాయానికి నిలువెత్తు సాక్ష్యం. అలాంటి సంప్రదాయ వైద్యం విదేశాల్లో పురుడు దశలోనే అద్భుతమైన ఫలితాలిస్తుంటే.. ఇక్కడ మాత్రం ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా చంపేస్తోంది. జిల్లాలో ఆయుర్వేదంతో పాటు మరికొన్ని సంప్రదాయ వైద్యవిధానాలతో ఏర్పడ్డ ఆయుష్ డిస్పెన్సరీలను నిర్వీర్యం చేస్తోంది. పోస్టులను భర్తీ చేయక.. ఉన్న వారికి వేతనాల్వీక ఆయుష్ కేంద్రాలను మూసివేసే దిశగా అడుగులు వేస్తోంది.




- సంప్రదాయ వైద్యానికి తెరపడే ప్రమాదం
- 32 డిస్పెన్సరీల్లో భర్తీకాని వైద్యుల పోస్టులు
- కేంద్ర నిధులున్నా రాష్ట్ర ప్రభుత్వ చోద్యం
- 21 నెలలుగా సిబ్బందికి వేతనాలివ్వని వైనం

చిత్తూరు అర్బన్: ఆయుర్వేదం, యోగా, నేచురోపతి, సిద్ధ, హోమియోపతి వైద్యాలను ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చి 1995లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. ఆకులు, అలములు, వేర్లు, కాండాల నుంచి ఔషధాలు సేకరించి నిత్య జీవితంలో ప్రజలకు వీటిని అందుబాటులోకి తీసుకురావడమే ఆయుష్ ప్రధాన లక్ష్యం. 1995 నుంచి దశలవారీగా 2012 వరకు జిల్లాలో 42 డిస్పెన్సరీలను (నాన్ రెగ్యులర్) ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ కోసం జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్ఆర్ హెచ్ఎం) నుంచి కావాల్సినన్ని నిధులు వాడుకోవడానికి వెసులుబాటు కల్పించారు. దీంతో పాటు చిత్తూరు, తిరుపతి లాంటి నగరాల్లో రెగ్యులర్ అధికారులు, సిబ్బందితో 46 ఆయుష్ వైద్యశాలలు కూడా పనిచేస్తున్నాయి. 2016 నుంచి వీటికి గడ్డు పరిస్థితులు ప్రారంభమయ్యాయి.

కుట్ర ఇలా...

2011–12లో జిల్లాలోని ఎన్ఆర్హెచ్ఎం కింద నడిచే 42 ఆయుష్ డిస్పెన్సరీల్లో పనిచేసే వైద్యాధికారుల్లో 32 మందికి ఇతర ఉద్యోగాలు రావడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. డిస్పెన్సరీలను ఏటా రెన్యువల్ చేయడం, వైద్యుల ఖాళీలను భర్తీ చేయడం చేతగాని ప్రభుత్వం వదిలేసింది. ప్రతి డిస్పెన్సరీలో ఓ వైద్యాధికారితో పాటు కాంపౌండర్, స్వీపర్ కమ్ నర్సింగ్ సిబ్బంది ఉండాలి. వైద్యులు లేరనే సాకుతో జిల్లాలో పనిచేస్తున్న 48 మంది సిబ్బందికి 2016 మార్చి నుంచి వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిలిపేసింది. కేంద్రం నుంచి నిధులు వచ్చినా వైద్యుల పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇక్కడ పనిచేసే సిబ్బంది ఆకలి కేకలతో రోడ్డున పడుతున్నారు.



జిల్లా సమాచారం

ఆయుష్ డిస్పెన్సరీలు	42
ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు	32
వేతనాలు బకాయి ఉన్న కాలం	21 నెలలు

ఎలా బతకాలి..?



జిల్లాలో ఆయుర్వేద వైద్యవిద్యలో పట్టభద్రులు వేల సంఖ్యలో ఉన్నారు. వాళ్లను డిస్పెన్సరీల్లో నియమించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ఇప్పుడు వైద్యులు లేరనే సాకుతో మా జీతాలు నిలిపేస్తే ఎలా..? ఏం తినాలి.. ఎలా బతకాలి? కేంద్రం నిధులు ఇస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది.

– ఎన్.జయచంద్రన్, ఆయుష్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు

ఉద్యోగ భద్రత లేదు..



కేంద్రం నుంచి 2017 మార్చి వరకు బడ్జెట్ వచ్చినా, 2016 మార్చి నుంచి మాకు జీతాలు ఇవ్వడం లేదు. డాక్టర్లను నియమించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రభుత్వ పెద్దల తీరు చూస్తుంటే డిస్పెన్సరీలను మూసేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ఇదే జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తప్పదు.

– బి.రాధాకుమారి, ఆయుష్ ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
30.2/19.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347, కిషోర్ (గుడిపాల) - 9440703956,
సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505, బాలసుందరం (రూరల్) - 9440939873, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325

ప్రభుత్వ పథకాల అమలులో రాజ్యాంగేతర వ్యక్తులకు కర్రపెత్తనం ఇస్తున్నారు. జన్మభూమి కమిటీ సభ్యులనే సాధికార మిత్రలుగా టీడీపీ ప్రభుత్వం రంగంలోకి దింపనుంది. యథావిధిగానే పథకాలన్నీ వారి కనుసన్నల్లో అమలు చేయించనున్నారు. డ్వాక్రా సభ్యులను పార్టీ కలాపాల్లో వినియోగించుకునేందుకు కూడా సమాయత్తం అయ్యారని సమాచారం.

కర్రపెత్తనం..!



- జేబీ కమిటీలతో... ప్రజాప్రతినిధులకు అవమానం
- ఇప్పుడు సాధికారమిత్రలకు ప్రాధాన్యం?
- డ్వాక్రా గ్రూపులకు ఎర
- ప్రభుత్వ పథకాల్లో వారిదే పెత్తనం!
- పార్టీ ప్రచారానికి ఎత్తుగడ

డ్వాక్రా సంఘాలు

	గ్రూపులు	సభ్యులు
చిత్తూరు	2545	20687
చిత్తూరు రూరల్	606	6177
గుడిపాల	830	7980

గుడిపాల:

ప్రభుత్వ పథకాల ప్రచారానికి డ్వాక్రా గ్రూపులను పార్టీ పనులకు వాడుకునేందుకు టీడీపీ నాయకత్వం కసరత్తు చేస్తోంది. గ్రామాలు, పట్టణాల్లో 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించారు. వారి ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తామని చెబుతున్నా, పార్టీ ప్రచారానికి కూడా వాడుకోవాలని అధికార పార్టీ ఎత్తుగడ వేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చిత్తూరు నియోజకవర్గంలోని అర్బన్, రూరల్, గుడిపాల మండలంలో మూడే వేల డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రను నియమించనున్నారు. ఇప్పటికే డ్వాక్రా మహిళల సాధికారత పేరుతో శిక్షణ నిర్వహించిన అధికారులు ప్రభుత్వ పథకాల ప్రచారంపైనే ఎక్కువగా వివరిస్తున్నారు. కొత్తగా వచ్చే సాధికారమిత్రలతో గ్రామాల్లో మళ్లీ సంక్షేమ పథకాలు ప్రజలకు దూరమవుతాయనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

అన్ని పథకాలకు ఒక్కరే

సంక్షేమ పథకాలపైనా ఇకపై సాధికారమిత్రలకే పగ్గాలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఉపాధిహామీ, వెలుగు, దీపం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, రేషన్, డ్వాక్రా రుణాలు, ఇతర సబ్సిడీ పథకాలన్నీ సాధికార మిత్రల కనుసన్నుల్లోనే ఉంటాయి. పట్టణ పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి సంస్థల పర్యవేక్షణలో పనిచేసే వీరు ప్రభుత్వ పథకాలను పజలచెంతకు తీసుకెళ్తారని చెబుతున్నప్పటికీ పార్టీ ప్రచారం కోసం వినియోగించుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి.

మళ్లీ జన్మభూమి కమిటీ సభ్యులే

సాధికారమిత్రలుగా జన్మభూమి కమిటీ సభ్యులను విధిగా నియమించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇప్పటికే జన్మభూమి కమిటీలతో ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం లేకుండా చేశారు. దీంతో ఇబ్బందికర పరిస్థితులు కల్పించారు. మళ్లీ ఆ కమిటీ సభ్యులనే సాధికారమిత్రలుగా నియమించాలని నిర్ణయించడంపై అధికార పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యుల నుంచి కూడా అభ్యంతరం వ్యక్తం అవుతోంది.

నేడు వైఎస్ఆర్ సీపీ సమావేశం

గుడిపాల: స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర పూతలపట్టు నియోజకవర్గానికి ఎనిమిదో తేదీ రానున్నట్లు తెలిపారు. ఇందుకోసం మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సర్వే పక్కాగా నిర్వహించాలి

చిత్తూరు రూరల్: నగరంలోని ప్రతి ఇంటి వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి సర్వే పక్కాగా నిర్వహించాలని చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ బాలసుబ్రమణ్యం ఆదేశించారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఆర్‌వీ అసోషియేట్స్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ డేటా, ఇతర వివరాలు పూర్తిగా సేకరించిన తరువాత వివరాలన్నీ గూగూల్‌లో నమోదు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పట్టాణాల్లో చిరునామాలు, ఇతర వివరాలు గందరగోళంగా ఉన్నాయన్నారు. తాజా సర్వే పూర్తయితే వివరాలన్నీ పక్కాగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు. సర్వే జరిపే విధానంపై వివరించారు. ప్రతి భవనం, ఖాళీ ప్రదేశానికి ప్రత్యేక సంఖ్యలు కేటాయిస్తామని చెప్పారు. దీని వల్ల చాలా వరకు ఇబ్బందులు తొలుగుతాయని చెప్పారు.

చంద్రన్నా.. నెయ్యి ఏదన్నా?

బెల్లం తూకంలో మోసం



440 గ్రాములు చూపిస్తున్న బెల్లం

గుడిపాల: చంద్రన్న సంక్రాంతి సరుకుల్లో నెయ్యి ప్యాకెట్ కనిపించడం లేదు. రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి కిలో, కందిపప్పు, శెనగపప్పు, పామాయిల్, అర్ధకిలో బెల్లం, వంద గ్రామెల నెయ్యి ప్యాకెట్ ఇవ్వాలి. ఈ సరుకుల్లో నెయ్యి ప్యాకెట్ కనిపించడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు. బెల్లం అర్ధ కిలోకు బదులు 440 గ్రాములు మాత్రమే ఉంది. తమకు అందిన మేరకు సరుకులు ఇస్తున్నట్లు చౌకదుకాణ డీలర్లు చెబుతున్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ హయాంలో కిలో చక్కెర రూ.13.50కు అందించేవారు. టీడీపీ ప్రభుత్వంలో చక్కెర అర్ధకిలోకు పరిమితం చేసి, రూ. పదికి విక్రయిస్తున్నారు.

నెయ్యి సరఫరా చేస్తాం

కార్డుదారులకు నెయ్యి సరఫరా చేస్తాం. చిత్తూరు గోడౌన్‌లో నెయ్యి ప్యాకెట్లు స్టాక్ ఉంది. డీటీతో మాట్లాడాను. నెయ్యి ప్యాకెట్లు ఇవ్వని డీలర్లపై చర్యలు తీసుకుంటాం.

–బెన్నురాజ్, తహసీల్దార్

సైన్స్ టీచర్లకు శిక్షణ



టీచర్లకు అవగాహన కల్పిస్తున్న గుణ శేఖర్‌రెడ్డి

చిత్తూరు ఎడ్యుకేషన్ : నగరంలోని బాలాజీకాలనీలో ఉన్న మున్సిపల్ పాఠశాలలో చిత్తూరు డివిజన్‌లోని భౌతికశాస్త్రం టీచర్లకు సీఆర్‌సీ సమావేశం నిర్వహించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనపై టీచర్లకు మెళకువలు వివరించారు. మహాసంకల్పం, విజయోస్తు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. డీ–గ్రేడు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు సరళంగా తయారు చేసిన విజయోస్తు కార్యక్రమంపై చర్చించారు. ఈ సమావేశంలో కోర్సు డైరెక్టర్లుగా గుణశేఖర్‌రెడ్డి, దినకర్‌నాయుడు, రిసోర్సు పర్సన్లుగా దామోదరరెడ్డి, నౌషద్ అలి, దేవరాజులు, బాలాజీ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గుడిపాల: ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాలని అవగాహన కల్పిస్తున్నట్లు నరహరిపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం సబర్మతి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఆటల,పోటీలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎడ్యుకేషన్ : నగరంలోని పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ, కృష్ణవేణి జూనియర్ కళాశాలల విద్యార్థులు ఓడీఎఫ్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గురువారం నగరంలోని వళ్లియప్పనగర్, దుర్గానగర్ కాలనీలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుజన, అధ్యాపకులు రఘురాం, పురుషోత్తం, జయశంకర్, అన్నపూర్ణ శారద మాట్లాడారు.

క్యాంఫోర్డు విద్యార్థుల ప్రతిభ

చిత్తూరు ఎడ్యుకేషన్: నగరంలోని క్యాంపోర్డు పాఠశాలల్లో చదువుతున్న సాయి గణేష్ జాతీయ స్థాయి టెన్నిస్‌వాలీబాల్ పోటీల్లో రజక పతకం సాధించాడని ఆ పాఠశాల అధినేత మహేష్‌రెడ్డి గురువారం తెలిపారు. గత నెల 27 వరకు తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్‌లో జరిగిన పోటీల్లో ప్రతిభ చాడాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్ మేథిని, హెచ్ఎం కలామ్, పీఈటీ రామకృష్ణ పాల్గొన్నారు.



సాయిగణేష్‌ను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్



కన్నీటి సేద్యం..!

జిల్లాలోని రైతాంగం కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతోంది. బతుకులు ఛిద్రమై, పొట్ట చేతబట్టుకుని జీవనం కోసం ఇతర ప్రాంతాలకు వలసబాట పడుతున్న దుస్థితి. పంటల సాగుకు ప్రభుత్వం నుంచి కనీస సాయం లేకపోగా, వివిధ పంటలపై ఆంక్షల కొరడా ఝుళిపిస్తోంది. అధికంగా సాగయ్యే వేరుశనగ, టమాట, మామిడికి గిట్టుబాటు ధర మాటే లేదు. సాగునీరు వృథా కాకుండా అమలు చేయాల్సిన బిందుసేద్యం కాన రావడం లేదు. ఫలితంగా జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గుతున్నా, చీమకుట్టినట్లయినా లేకపోవడం ప్రభుత్వ నిరంకుశత్వ తీరుకు నిదర్శనం. ఆంక్షలు పెట్టి చేస్తున్న రుణమాఫీ వడ్డీలకు కూడా చాలక రైతులను మరింత అప్పుల ఊబిలోకి నెట్టేసింది.

- అన్నదాతను చుట్టుముడుతున్న కష్టాలు
- తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- వరి, చెరకు పంటలపై ఆంక్షలు, నల్లబెల్లంపై నిషేధం
- వేరుశనగ, టమాట, మామిడికి మార్కెట్ నిల్
- కానరాని బిందుసేద్యం
- కరువుకు సాయం కరువు
- తీరని రుణ కష్టాలు
- పట్టనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం

జిల్లా వ్యవసాయ వివరాలు

రైతు కుటుంబాలు	6.60 లక్షలు
ఏటా సాగు విస్తీర్ణం	3.51 లక్షల హెక్టార్లు
ఖరీఫ్‌లో సాగు	2.11 లక్షల హెక్టార్లు
రబీలో సాగు	62 వేల హెక్టార్లు
వరి సాగు	54,634 హెక్టార్లు
వేరుశనగ	1.36 లక్షల హెక్టార్ల
చెరకు	27 వేల హెక్టార్లు
మామిడి	78 వేల హెక్టార్లు
కూరగాయలు	63 వేల హెక్టార్లు
చెరువులు	8,063

చిత్తూరు అగ్రికల్చర్: జిల్లావ్యాప్తంగా మొత్తం 6.60 లక్షల రైతు కుటుంబాలు ఉండగా, ఏటా రెండు సీజన్లలో 3.51 లక్షల హెక్టార్ల సాధారణ విస్తీర్ణంలో వివిధ పంటలను సాగు చేస్తారు. అందులో ఖరీఫ్ సీజనులో 2.11 లక్షల హెక్టార్లు, రబీ సీజన్‌లో 62 వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణంలో రైతులు వివిధ పంటలను సాగు చేస్తున్నారు. వీటితో పాటు ఉద్యాన పంటల కింద మామిడి 78 వేల హెక్టార్లు, కూరగాయలు 63 వేల హెక్టార్ల మేరకు సాగులో ఉంటుంది. అయితే ఏటా పంటల సాగుకు ఉపక్రమిస్తున్న రైతులకు ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు మాత్రమే మిగులుతున్నాయి. కనీసం ప్రభుత్వ సాయమైనా అందుతుందనే ఆశ కూడా రైతులకు లేకపోవడంతో సేద్యమంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఫలితంగా ఏటా పంటల సాగు గణనీయంగా తగ్గుతోంది.

పంటలపై ఆంక్షలు, నల్లబెల్లంపై నిషేధం..

జిల్లాలోని రైతులు ప్రధాన పంటగా వరి, చెరకును సాగు చేస్తారు. ఏటా వరి పంటను 54,634 హెక్టార్లు, చెరకు 27 వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణంలో సాగు చేస్తారు. అయితే వరి, చెరకు పంటలకు సాగునీరు అధికంగా వినియోగమవుతుందని, ఆ రెండు పంటలను చేపట్టకూడదని ప్రభుత్వం ఆంక్షలు పెట్టింది. ప్రతి రైతు ఆరుతడి పంటలైన కూరగాయలు, పండ్లతోటలనే చేపట్టాలని హుకుం జారీ చేసింది. అదీగాక వరి, చెరకు పంటల సాగుకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందించక నిలిపివేసింది. ఫలితంగా వరి పంట సాగు గణనీయంగా తగ్గగా, చెరకు పంట సాధారణ విస్తీర్ణంలో 40 శాతం కూడా సాగవడం లేదు. దీనికితోడు నల్లబెల్లంను తయారు చేయకూడదన్న నిషేధాన్ని విధించడం, జిల్లాలోని చిత్తూరు, రేణిగుంట సహకార షుగర్ ఫ్యాక్టరీలను మూసివేయడంతో చెరకు రైతులు అయోమయంలో పడ్డారు.

పంటలకు మార్కెట్ నిల్..



ఏటా ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా వర్షాధార పంటగా వేరుశనగను 1.36 లక్షల హెక్టార్లలో రైతులు సాగు చేస్తారు. వీటితోపాటు ఖరీఫ్, రబీ సీజన్లలో కూరగాయల సాగులో ప్రధానంగా పడమటి మండలాల రైతులు టమాటాను అధికంగా సాగు చేస్తారు. మామిడి పంట 78,131 హెక్టార్లలో సాగవుతోంది. వేరుశనగ పంట బాగా దిగుబడి వస్తే 11 నుంచి 16 లక్షల క్వింటాళ్ల మేరకు వస్తుంది. అయితే ప్రభుత్వం ఇందుకు తగ్గ గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. ఏటా రైతులకు విత్తనకాయలను సబ్సిడీ పోగా, క్వింటాల్‌ను రూ.5 వేల మేరకు విక్రయిస్తోంది. అదే రైతులు పండించిన పంటను ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా క్వింటాల్‌కు రూ.4 వేలు మాత్రమే చెల్లిస్తోంది. దీంతో రైతులు పంటల సాగు చేపట్టినా గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టాలనే చవిచూడాల్సి వస్తోంది. దీనికితోడు టమాట పంటలో రైతులకు క్వింటాల్‌కు రూ.200 మేరకు మాత్రమే దక్కుతోంది. ఇక మామిడి పంటకు కూడా క్వింటాల్‌కు రూ.400 మాత్రమే లభిస్తోంది. ఫలితంగా ఏటా వేరుశనగలో రూ.300 కోట్ల మేరకు, టమాట, మామిడిలో దాదాపు రూ.వెయ్యి కోట్ల మేరకు నష్టాన్ని చవిచూడాల్సి వస్తోంది.

కరువు సాయం కరువు..

ఏటా ప్రకృతి వైపరీత్యాలు, కరువు ఘంటికలతో రైతులు సాగుచేసిన పంటలను అర్ధంతరంగా వదులుకోవాల్సి వస్తోంది. గత మూడేళ్లుగా కేంద్ర బృందం కరువు పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన పంటలను పరిశీలించి వెళుతోంది. కానీ ఇంతవరకు కేంద్రం నుంచి వచ్చిన సహకారం ఏమాత్రం లేదు. 2015 లో కురిసిన అధిక వర్షాలకు దాదాపు రూ.360 కోట్ల మేరకు రైతులు పంటలను నష్టపోయారు. ఈ పరిస్థితులను కేంద్ర బృందం పరిశీలించి వెళ్లిందే కాని, ఇంతవరకు పరిహారం అందలేదు. అదేవిధంగా గత ఖరీఫ్‌లో కూడా కరువు కారణంగా రైతులు వేరుశనగను దాదాపు 1.10 లక్షల హెక్టార్లలో పూర్తిగా నష్టపోయారు. దీనిపై కూడా కేంద్ర బృందం పరిశీలించి వెళ్లిందే కాని, పరిహారం ఇవ్వకపోవడం గమనార్హం.


కానరాని బిందు సేద్యం..

జిల్లాలో మొత్తం 8,063 చెరువులు, కుంటలు ఉన్నాయి. వర్షాలు బాగా కురిస్తే దాదాపు 100 నుంచి 110 టీఎంసీల మేరకు వర్షపునీరు పడుతుంది. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు పూర్తిగా నిండినా కేవలం 20 టీఎంసీల మేరకు మాత్రమే నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉంది. మిగిలిన నీరంతా సముద్రం పాలవుతోంది. మనకు శాశ్వత సాగునీటి వనరులు లేనికారణంగా పంటల సాగుకు నిల్వ ఉంచుకున్న నీరే గతి. తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటల సాగుకు బిందుసేద్యం అనివార్యం. అయితే బిందుసేద్యం అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ ఏడాదికి లక్ష హెక్టార్లలో బిందుసేద్యం అమలు చేయాలన్నది లక్ష్యం. అందులో ఇప్పటివరకు కేవలం 12 వేల హెక్టార్లలో మాత్రమే బిందుసేద్యం పరికరాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆశించిన మేరకు పంటలను సాగు చేయలేక, సాగునీరు అందించలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



తీరని రుణ కష్టాలు..

జిల్లాలోని రైతులు 2013 డిసెంబరు 31 నాటికి మొత్తం 8,69,721 ఖాతాల కింద రూ.7,693.75 కోట్ల మేరకు బ్యాంకులకు రుణపడి ఉన్నారు. ఎన్నికల సమయంలో రైతులందరికి రుణవిముక్తి చేస్తామని చెప్పిన చంద్రబాబు, తీరా గద్దెనెక్కాక ఇచ్చిన హామీ సక్రమంగా అమలు చేయలేదు. పలు ఆంక్షలు పెడుతూ ఆఖరుకు వడపోతలతో కేవలం 3,47,352 మంది రైతులకు గాను రూ.1,430 కోట్లను మాత్రమే మాఫీ కింద ప్రకటించారు. ఈ మొత్తాలను కూడా ఐదు విడతల్లో ఇస్తామని తెలిపారు. అందులో మొదటి విడతలో రూ.530.38 కోట్లు, రెండవ విడతలో 339.07 కోట్లు మాఫీ చేశారు. మూడో విడతలో రూ.274 కోట్లుకు గాను ఇప్పటివరకు రూ.110 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలకు జమచేశారు. ఆ మొత్తాలు కనీసం వడ్డీలకు కూడా చాలకపోవడంతో రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయి, బతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలైన కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వలసలు పోవాల్సిన దుస్థితి నెలకొంది.





ఓటేసిన మరుసటిరోజే..

- బ్యాంకులకెళ్లి మీ అప్పు ఎంతుందో చీటీలో రాసుకోండి
- మన ప్రభుత్వంలో నేరుగా మీకే నాలుగు విడతలుగా ఇస్తా
- పిల్లలను చదివించేందుకు ప్రతి తల్లికీ ఏడాదికి రూ.15వేలు
- 45 సంవత్సరాలకే పింఛన్లు అందేలా చూస్తాం
- ఓ అవ్వా! నా మనవడు చెప్పాడని అందరికీ చెప్పండి
- డ్వాక్రా మహిళలకు, వృద్ధులకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి


చెరువుముందరపల్లెలో మహిళలనుద్దేశించి మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పలమనేరు:

‘‘వచ్చే ఎన్నికల్లో మీరు ఓటేసిన మరుసటి రోజే బ్యాంకులకెళ్లి మీ అప్పు ఎంతుందో ఓ చీటీలో రాసుకోండి.. మన ప్రభుత్వం రాగానే నాలుగు దఫాలుగా డబ్బును మీకే నేరుగా ఇస్తా..’ అంటూ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు భరోసా ఇచ్చారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా గురువారం కలికిరి మండలంలోని చెరువుముందరపల్లె వద్ద మహిళలు, వృద్ధులు కలసి తమ సమస్యలను జననేత దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రభుత్వంలో డ్వాక్రా మహిళలకు కష్టాలు తప్పడం లేదన్నారు. బ్యాంకులో మాఫీ జరగకపోగా కనీసం వడ్డీ కూడా మాఫీ కాలేదని తెలిపారు. ఇంకొందరు వృద్ధులు తమకు పింఛన్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ‘మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంత అప్పుంటుందో అంతా బ్యాంకులకు కాదు నేరుగా మీకే చేరేలా చేస్తా. బ్యాంకులకు వడ్డీలు చెల్లించకుండా డ్వాక్రా మహిళలను చంద్రబాబు మోసం చేశారు. అందుకే రుణాలకు సంబంధించి బ్యాంకుల్లో వడ్డీ మాఫీ కాలేదు. తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపి బాగా చదివించండి. ఇందుకోసం ఏ తల్లీ ఇబ్బంది పడకూడదు. మీ బిడ్డల చదువులకు సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఇస్తాం. పింఛను రాలేదని చెబుతున్న అవ్వాతాతలను చూస్తుంటే బాధేస్తుంది. అందుకే మన ప్రభుత్వంలో 45 ఏళ్లకే పింఛన్లు ఇస్తాం. ప్రతి అవ్వా నా మనవడు చెప్పాడని.. ప్రతి తల్లి నా కొడుకు చెప్పాడని ఈ విషయాలను అందరికీ చెప్పండి. ఈ రాక్షస పాలన అంతమవ్వాలని రెండు, మూడు టెంకాయలు కొట్టి దేవున్ని బాగా మొక్కకోండి.. ముస్లింలు దువా చేయండి.. క్రైస్తవులు ప్రార్థనలు చేయండి’’ అని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

● ఇదే మా అ‘జెండా’



సంకల్పయాత్రకు జనం పోటెత్తుతున్నారు. మేముసైతం అంటూ పలువురు ముందుకొస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా చేతబట్టి జననేత అడుగులో అడుగేస్తున్నారు. తమ అభిమాన నాయకుడిని చూసి మురిసిపోతున్నారు. కలికిరి శివారులో గురువారం ప్రజా సంకల్పయాత్రకు కేవీపల్లె మండలానికి చెందిన పలువురు నాయకులు తరలి వచ్చారు. జెండాలు చేతబట్టి, ప్రత్యేక టీషర్టులు ధరించి ఆకట్టుకున్నారు. – కేవీపల్లె

● 260 వాహనాల్లో...



పాదయాత్రలో ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త చంద్రమౌళి ఆధ్వర్యంలో 260 వాహనాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పాలమంద వద్ద కుప్పం నియోజకవర్గ పార్టీ శ్రేణులనుద్దేశించి జననేత ప్రసంగించారు. కార్యకర్తలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం చూసి పలువురు ఆనందం వ్యక్తం చేశారు. – బి.కొత్తకోట

● హ్యాపీ..సెల్ఫీ



తమ అభిమాన నేత జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి సెల్ఫీలు దిగేందుకు యువత ఆసక్తి చూపుతోంది. తన వద్దకొచ్చిన అక్కాచెల్లెమ్మలు, అన్నదమ్ములతో సెల్ఫీలు దిగి జననేత ముచ్చట తీర్చుతున్నారు. – కలికిరి

● గుండెల్లో పెట్టుకుంటా..



‘మాది వైజాగ్‌లోని కృష్ణదేవిపేట. ఎంఏ వరకు చదువుకున్నా. ఉద్యోగం లేక కుటుంబం గడవని పరిస్థితుల్లో అనుకోకుండా ఒక రోజు వైఎస్సార్‌ను కలిసి నా పరిస్థితిని వివరించా. ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని అభ్యర్థించా. ఆ మహానుభావుడు ఐడీపీఎల్ కంపెనీలో మంచి ఉద్యోగం ఇప్పించాడు’ అంటూ జమ్మన రామకృష్ణ కుమార్‌రాజు ఆనంద భాష్పాలు రాల్చాడు. గురువారం పీలేరు నియోజకవర్గంలో జగనన్న వెంట ప్రజా సంకల్పయాత్రలో పాల్గొని తన అభిమానాన్ని చాటుకున్నాడు. – తిరుపతి మంగళం

‘దివ్య’మైన కోరిక!

‘అన్నా..! కలికిరిలో బీకాం కంప్యూటర్స్ చేస్తున్నా. నా ఏడో యేటే కాళ్లు సచ్చుబడ్డాయి. పూర్తిగా నడవలేను. కళాశాలకు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉంది. నాకు మూడు చక్రాల వాహనాన్ని అందజేస్తే ఉన్నత చదువులు చదువుకుంటా’ అంటూ కలికిరికి చెందిన దివ్యాంగుడు గణేష్ తన తల్లితో కలిసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. ఎంపీ మిథున్‌రెడ్డి ద్వారా న్యాయం చేస్తామని జననేత హామీ ఇచ్చారు. – కలికిరి

హంద్రీ-నీవా కాలువ పొడిగించాలన్నా!

‘అన్నా..! హంద్రీ–నీవా కాలువ ఇప్పుడు కలికిరి మండలం గుట్టపాళ్యం వరకే ఉంది. దీన్ని మరో నాలుగు కిలోమీటర్లు పొడిగిస్తే పాలమంద, చింతలవారిపల్లె, ఊటుపల్లె, కంభంవారిపల్లె, 79 చింతమాకులపల్లె పరిధిలోని 20 చెరువులకు ఉపయోగకరంగా ఉటుంది. సాగునీరు అందుబాటులోకి వస్తుంది’ అని పుంగనూరుకు చెందిన న్యాయవాది చంద్రశేఖర్ విన్నవించారు. గురువారం ఆయన సదుం మండలం పాలమందలో జరిగిన సంకల్పయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. – సాక్షి, చిత్తూరు

● మీరే అండ



‘ప్రస్తుత పాలనలో భవన నిర్మాణ కార్మిక కుటుంబాలు దుర్భర జీవితాలు అనుభవిస్తున్నాయి. సంక్షేమ పథకాలు సక్రమంగా అందక అష్టకష్టాలు పడుతున్నాయి. మీ ప్రభుత్వం వస్తేనే భవిష్యత్ ఉంటుందన్నా’ అంటూ కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండల భవననిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు వి.శ్రీనివాసులు పాదయాత్రలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి చెరువుముందరపల్లెలో వినతిపత్రం అందజేశారు. కార్మికులకు సరైన ఆదరణ, అభివృద్ధి పథకాలు అందేలా చూడాలని విన్నవించారు. – బి.కొత్తకోట

వైఎస్సార్ సీపీలో చేరిక



తంబళ్లపల్లె, కుప్పం నియోజకవర్గాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. సదుం మండలం మిట్టపల్లెక్రాస్ వద్ద పీటీఎం మండలం బూర్లపల్లెకు చెందిన టీడీపీ ఎంపీటీసీ రమణప్ప ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కుప్పం నియోజకవర్గంలోని పెద్ద బంగారునత్తానికి చెందిన 20 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. – బి.కొత్తకోట

సైనికుల్లా శ్రమించాలి

పార్టీ బలోపేతంతోపాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

గురువారం అస్సిరెడ్డిగారిపల్లె నుంచి ప్రారంభమైన ప్రజా సంకల్ప యాత్ర ఊటుపల్లె క్రాస్ వద్దకొచ్చేసరికి పుట్టావారిపల్లె, ఊటుపల్లె వాసులు భారీ సంఖ్యలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు. – తిరుపతి మంగళం



ప్రజా సంకల్ప యాత్ర

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..

అధైర్యప

నవ వసంతం



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నిం



పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లి





...డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..

చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.

మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవ రిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..

జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతక వచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారం లోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసు కుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియో జకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



...ం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచే స్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికు న్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపి స్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెప రెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడ వున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దిన సరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేత నాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయ లు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండ నిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నా డని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అను కున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం



COACHING

■ SI, గ్రూప్ II, IV, VRO, కానిస్టేబుల్, SSC, Bank పరీక్షలకు తిరుపతిలో ఉచిత శిక్షణ బిగ్ లెర్నింగ్స్. M.R.Palli, Tirupati, Contact: 76809 66718. [T-193]

DIRECT FINAL YEAR

■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9032030124,125, [T-2600]

FREE DEMO

■ SAP ABAP Free Demo on 6th January 2018 @ 4 PM MJ Ziontech IT Solutions, Opp: Jagajeevan Park, Kesavayanagunta Tirupathi: 9618598844 [T-0890797]



FOR SALE

■చిత్తూరు జిల్లా ఐరాల మండలం కాణిపాకం-పాటూరుమార్గమధ్యలో ఇరువారపల్లి గ్రా. శేషమ్మ చెరువు దగ్గర మెయిన్‌రోడ్‌కి 10ఎ.ల మామిడితోపు నీటి సౌకర్యంతో అమ్మబడును. 9441096272, 9440703168. [T-0890790]

PLOTS FOR SALE

■M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2590]

■తిరుచానూరు బ్రాహ్మణపట్టు వద్ద TTD ల్యాండ్స్ ప్రక్కన Tuda అప్రూవల్ ప్లాట్స్ సేల్స్‌కు కలవు. Sqft Rs.650 మాత్రమే. Jan 3 నుండి15 తేదీ వరకు Plot Book చేసుకున్నవారికి 1/2 Kg వెండి ఫ్రీ. ✆ 9000185213, 9885548822. [T-194]

■తిరుపతి 9కి.మీ తొండవాడలో2.77 ఎ.లలో 36 ప్లాట్స్,కొత్త వెంచర్, తుడా ఫైనల్ అప్రూవల్ ప్లాట్స్ కలవు. రెడీ టు కన్‌స్ట్రక్షన్ (LP.No.15/G1/17)లోన్ సౌకర్యం. ✆ 9030811E811. [T-6966]





బంగారం కొనబడును

■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. &విడిపించి ఇతర సంస్థలో కుదువపెట్టబడును. గ్రా॥ ధర రూ.2900 (క్యారెట్లను బట్టి) సంప్ర : 9505906444. [T-0890798]

■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ.2900/- వివరాలకు సంప్ర: 939839489, 9700312405 [T-6960]

టేకు అమ్మకాలు / కొనుగోలు


■టేకు, ఎర్రచందనం సాగు చేయు రైతుల దగ్గర నుంచి చట్టబద్ధంగా కొను గోలు/ అమ్మకాలు మరియు నారుమొక్కల కొరకు సంప్రదించండి : 99511 81928 [B-696761]

BEAUTY CARE



■ క్లాసిక్, గోల్డ్ బ్యూటీ క్రీం వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్‌ఫిట్ ఆయిల్స్ (450/-) బాత్ పౌడర్‌కు ఆర్థిక స్థోమత కల్గిన ఏరియా డీలర్స్ సంప్ర: 9866966117. [T-0890600]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్ : 75501 73997 / 75501 73998. [V- 688774]


HEALTHCARE



AYURVEDA

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

OBESITY



WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మల బద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]



■ చిత్తూరు,తిరుపతి నగరల్లోని ప్రముఖ బ్రాండెడ్ బట్టల షోరూంలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్‌మెన్ కావలెను. స్థానికులకు ప్రాధాన్యత. 9652364599, 9441391633. [T-0941561]

■సరైన ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారా! ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. సంప్ర: Grow Center, Opp. Palani Theater, R.C.Road, Tirupati. ✆ 9177763174, 7032649950 [T-0890599]

■ తిరుపతిలోని ప్రముఖ మెన్స్ సెలూన్‌లో పనిచేయుటకు హేర్ కటింగ్, బ్యూటీషన్‌పై అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 9966608822, 9533333613 [T-881999]

■ సూర్యహాస్పిటల్‌లోపనిచేయుటకు ANM/ GNM సిస్టర్స్PROలు ఫార్మసిస్ట్‌లు,ఆయమ్మలు&Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం.రెడ్డి & రెడ్డికాలని,తిరుపతి:9502194848,9 247799341. [T-0890850]

■ Wanted Receptionist, Un Married Below 20yrs Q/F below Tenth, Timings 9.30 AM to 7.30 P.M, 6000 P/M. Central Park, Thilak Road, Tirupati, 7013450339. [T-953]

■ పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. MNM పెట్రోల్ బంక్, Opp. హోటల్ బ్లిస్, రేణి గుంట రోడ్, తిరుపతి, జీతం:7,500. ✆ 9849043718. [T-6958]

■ హోటల్‌లో తిరుపతి నందు పనిచేయుటకు ఆడపనివారు & పురుషులు హెల్పర్స్,అసిస్టెంట్స్ అర్జెంటుగా కావలెను. ✆ 9704906250, 9182023979. [T-6954]

■Wanted Receptionist & Students Councillors. Sal: Up to 12000 K PM. Qual: Any Degree, 2011-2017 Pass Outs, Balaji Colony, Tirupati. Cell: 9966557583 [T-195]

■ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హతః 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రః Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620 [G-676345]

■రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+బో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■ జిల్లాలో సూర్య కంపెనీ (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమో (P/F). A: 17 to 25. నోఫీజు, రూంఫ్రీ. 95158 55124, 98859 23200 [R-0980640]

■ మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]

■మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ SSC, Inter, Degree, MBA, MCA,B.Tech చదివిన వారికి ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలలో Outsourcing, MNC కంపెనీలలో Jobs చూపించబడును. Comp. Op.అటెండర్స్, సూపర్‌వైజర్స్, హాస్పిటల్స్,నర్సింగ్, హౌస్‌కీపింగ్,7093976549. [T-3031]

■తిరుపతి హోల్‌సేల్ మెడికల్ డిస్ట్రిబ్యూషన్‌లో పనిచేయుటకు Order Boys, Comp.Op(Ladies)కావలెను.Age Below 30yrs. Retail మెడికల్ షాప్ నందు పనిచేయుటకు, యువతీ/ యువకులు కావలెను.Experienced (8,000-10,000), Freshers (5500-6500), 9848868869. [T-6965]

■Part / Full Time Online Computer Jobs. Just Typing Words. Earn - 6000/- to 15500/-pm. Daily Payments. Contact : Cell : 91003 58988, Tirupati. [NA-8575]

■తిరుపతి, మదనపల్లి, రాయచోటి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్, బాడీగార్డ్స్ కావలెను. సంప్రః 99593 16632, 93987 24225 [G-676339]

■మీ ఇంటివద్దనే వుంటూ రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా పోస్టల్ కవర్స్‌పై అడ్రసులు వ్రాస్తు వారం వారం అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. Ph: 97032 47369 [G-683]

■వ్యవసాయ, ఆరోగ్య రంగాల ద్వారా సాఫ్ట్‌వేర్‌తో సమానంగా సంపాదించే అద్భుత అవకాశము ఆసక్తి గలవారు. సంప్ర॥ ✆ 89191 33784, 83414 58668. [O-617708]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టీం లీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం + మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

■కంప్యూటర్ టైపింగ్ వర్క్ MS Words లో టైప్ చేయాలి నెలకు అత్యధిక సంపాదన మీ వద్ద కంప్యూటర్ ఉంటే చాలు srsbpokp @gmail.com ఫోన్:7416729856. [H-684456]

■ తిరుపతిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతంః 6500, 7500, Age: 18 to 45 సం.లు. సంప్రదించండి సెల్ః 9032224442. [T-3043]


■ తిరుపతి బాలాజీ కాలని, ఫ్యాన్సీ షాపు నందు అమ్మాయిలు / అబ్బాయిలు & ఇంటి నందు పనిచేయుటకు ఆడ మనిషి కావలెను. బయటి వారికి వసతి కలదు. 9849319970. [T-6969]

■ ప్రముఖ Two Wheeler కంపెనీ తిరుపతి నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Two Wheeler ఖచ్చితంగా వుండవలెను. 8328047659, 9100671115. [T-936]

■భారత్ కంపెనీ తిరుపతి నందు పర్మినెంట్ జాబ్ చేయుటకు 24 సం॥లోపు స్త్రీ/పు కావలెను. Qual : 10th to డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+రూం ఫ్రీ. ఇం:ఈరోజు, రేపు. ✆ 95819 15075 [B-890]

■మీ జిల్లాలోని LTD కంపెనీలకు సూపర్‌వైజర్స్ హెల్పర్స్ ఇన్‌చార్జ్, టీం లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+భోజనం ఫ్రీ. 96406 56625, 96407 05668 [G-685]

■పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గొంతు తడవనీరు

పుంగనూరు.. అన్నింటా వెనుకబడిన ప్రాంతం.. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమానికి పాటు పడే నాయకుడు.. అయితే ఆయన ప్రతిపక్ష ఎమ్మెల్యే. అదే ఆయన నియోజకవర్గ ప్రజలకు శాపంగా మారింది. ఫలితంగా 30 ఏళ్ల తాగునీటి సమస్య పరిష్కారానికి ఆ ఎమ్మెల్యే చేసిన భగీరథ యత్నం ఫలించనీయలేదు. గత, ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు రాజకీయాలు చేసి, పుంగనూరు ప్రజల గొంతు తడవనీయకుండా అడ్డు పడుతున్నారు.

• పెద్దిరెడ్డిపై కక్ష సాధింపు • ప్రజలపై ప్రతాపం • అభివృద్ధికి మోకాలడ్డుతున్న ప్రభుత్వాలు

పుంగనూరు: పుంగనూరుకు సమ్మర్‌స్టోరేజి ట్యాంకు కలగా మిగిలింది. ఫలితంగా పుంగనూరు వాసులు తాగునీటికి ఇక్కట్లు పడుతున్నారు. పుంగనూరు మునిసిపాలిటీలో 12,786 గృహాలు ఉండగా సుమారు 60 వేల జనాభా ఉన్నారు. మునిసిపాలిటీలో 30 ఏళ్లుగా తాగు నీటి సమస్య ఉంది. దీన్ని పరిష్కరించేందుకు పట్టణ సమీపంలోని పుంగమ్మ చెరువులో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సుమారు రూ.33.33 కోట్లతో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకును నిర్మించారు. ఈ ట్యాంకుకు నీటిని తరలించేందుకు గార్గేయనది నుంచి సదుం, సోమల, చౌడేపల్లె మీదుగా పైపులైన్ నిర్మించి, నీటిని తరలించాలని నిర్ణయం తీసుకున్నారు. పైపులైన్లు అనుమతులు లభించాయి. ఇంతలో ప్రభుత్వాలు మారడంతో ఆ పనులు పెండింగ్‌లో పడ్డాయి. అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పెద్దిరెడ్డిపై ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా ఈ ప్రాజెక్టును పీలేరు నియోజకవర్గానికి తరలించే ప్రయత్నం చేశారు. దీనిని నిరసిస్తూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అప్పట్లో పుంగనూరు నుంచి సదుం వరకు పాదయాత్ర చేశారు. అయినా ఆయన పెద్దిరెడ్డిపై ఉన్న వివక్షతో పనులు నిలిపివేయించారు. అనంతరం సీఎం అయిన చంద్రబాబుదీ అదే వరుస. ఫలితంగా సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు కలగా మిగిలింది. తాగునీటి సమస్య కూడా అలాగే ఉంది.

గోగులమ్మవంక ప్రాజెక్టుతో	
లబ్ధి పొందే రెవెన్యూ గ్రామాలు	12
అనుసంధానంతో నీరందే చెరువులు	170
సాగులోకి వచ్చే భూమి	3035 ఎకరాలు
లబ్ధి పొందే రైతు కుటుంబాలు	920

కక్ష..అభివృద్ధిలో వివక్ష

సదుం: పుంగనూరు, పీలేరు ప్రజల తాగునీటి సమస్య తీర్చడమే ధ్యేయంగా పుంగనూరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గతంలో సదుం మండలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రెండు ప్రాజెక్టులు నిర్మించారు. 2004లో పాపిరెడ్డిగారిపల్లె వద్ద రూ.8.5 కోట్ల వ్యయంతో, కొర్లకుంటవారిపల్లె వద్ద 2010లో రూ.21.40 కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు నిర్మించారు. కొర్లకుంటవారిపల్లె ప్రాజెక్టు నుంచి పుంగనూరులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు నీటిని సరఫరా చేస్తే పుంగనూరువాసులు ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్య తీరుతుందని ఆయన భావించారు. ప్రాజెక్టు పూర్తయినా ఇంత వరకు పైప్‌లైన్ల పనులు ప్రారంభం కాలేదు. పనుల మంజూరుకు అనుమతులు లభించినా అప్పటి సీఎంగా ఉన్న సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి పెద్దిరెడ్డిపై ఉన్న కక్షతో పనులు అడ్డుకున్నారు. అనంతరం సీఎం అయిన చంద్రబాబుదీ అదే వరుస.

ఆర్టీసీ డిపోకి దిక్కేది

పుంగనూరు ప్రాంత పరిధిలో మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన ఆర్టీసీ బస్సు డిపో ఎనిమిదేళ్లుగా ప్రారంభం కోసం ఎదురుచూస్తోంది. నియోజవర్గ పరిధిలో సమీపంలోని మదనపల్లె, పీలేరు, పలమనేరు డిపోల ఆధ్వర్యంలో నడుస్తున్న అరకొరా బస్సులే గతి. వీటికంటతటికీ కారణం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఇక్కడ ఉండటమే. పనులు ప్రారంభం అయితే ప్రజల్లో వారికి మంచి పేరు లభిస్తోందన్న అక్కసుతో ఈ దుర్మార్గ చర్యలకు ప్రభుత్వం పూనుకొందన్న భావన పలువురిలో నెలకొంది.

ప్రాజెక్టు.. అందని ఫలం

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని అన్నదాతలకు గోగులమ్మవంక ప్రాజెక్టు అందని ఫలంగా మారింది. మండలంలో వ్యవసాయం వర్షాధారం కావడంతో సాగుకు చెరువులు, కుంటలే దిక్కు. గత పదేళ్లుగా వరుస కరువులతో చెరువుల్లోకి నీరు చేరక చెట్లు పెరిగిపోయి అడవులను తలపిస్తున్నాయి. దీంతో భూములన్నీ బీళ్లుగా మారి పోతున్నాయి. కల్లూరు అటవీ ప్రాంతంలోని గోగులమ్మవంక ప్రాజెక్టు నిర్మించి, ఆ నీటిని మండలంలోని 12 రెవెన్యూ గ్రామాల్లో ఉన్న సుమారు 170 చెరువులకు అనుసంధానం చేస్తే 3035 ఎకరాలు సాగులోకి వస్తుంది. ఫలితం ఆయా రెవెన్యూ గ్రామాల్లో సుమారు 920 రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. అయితే దీనిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదు.



పుంగనూరులో నిరుపయోగంగా ఉన్న సమ్మర్‌స్టోరేజీట్యాంక్



ప్రారంభానికి నోచుకోని ఆర్టీసీ డిపో



కల్లూరు అటవీప్రాంతంలో ప్రాజక్టు నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రాంతం

వైఎస్సార్ ఉంటే ప్రాజెక్టు వచ్చేది



రాజశేఖరరెడ్డి బతికి ఉంటే మండలంలోని ఏకైక నీటి వనరైన గోగులమ్మ వంక ప్రాజెక్టును నిర్మించి, ప్రజల కష్టాలను తీర్చుండే వారు. ఆ ప్రాజెక్టు లేక మా పొలాలు బీళ్లు పోతున్నాయి.

-నటరాజ, రైతు, పాతపేట

ప్రాజెక్టు నిర్మిసే చెరువుల్లోకి నీరు



గోగులమ్మ వంక ప్రాజెక్టు నిర్మిస్తే మండలంలోని ఎక్కువ చెరువులకు నీరందుతుంది. భూములు సాగులోకి వస్తాయి. ఎటువంటి నీటి ఆధారం లేని మండలానికి ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

- శివారెడ్డి, రైతు, 106 రామిరెడ్డిగారిపల్లె

భూగర్భ జలాలు పెరుగుతాయి

ప్రాజెక్టు నిర్మిస్తే భూగర్భజల మట్టం పెరుగుతుంది. మెట్ట భూములకు కూడా నీరందుతుంది. సాగునీరు తోపాటు తాగునీటికి ఇబ్బందులు తీరుతాయి.

- మునస్వామి, రైతు బెస్తపల్లె

పుంగనూరుపై నిర్లక్ష్యం తగదు



పుంగనూరు నియోజకవర్గంపై ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఏ మాత్రం తగదు. రాజకీయాలు ఎన్నికల సమయంలో చేయాలే కానీ అయిపోయాక కాదు. ప్రజలు ప్రభుత్వ అన్యాయాన్ని గమనిస్తున్నారు. సరైన సమయంలో స్పందించి తగిన బుద్ధి చెపుతారు.

- షమీంషరీఫ్, చైర్‌పర్సన్, పుంగనూరు మునిసిపాలిటీ


నిలుపుదల సరికాదు



అభివృద్ధి పనులు ఎవరు చేసినా స్వాగతించాలి. పట్టణ ప్రజల తాగునీటి సమస్యలు తీర్చేందుకు రూ.33కోట్లతో సమ్మర్ స్టోరేజి ట్యాంక్, ఆర్టీసీ డిపో తదితర సదుపాయాలన్నింటినీ మంజూరు చేయిస్తే వ్యక్తిగత విభేదాలతో నిలుపుదల చేయడం సరికాదు.

- ఎన్,రెడ్డెప్ప, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి

సమస్యలతో సతమతమవుతున్నాం



పుంగనూరు నియోజకవర్గంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. చెప్పుకోదగ్గ అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో మంచినీటి సమస్యను పరిష్కరించడంతోపాటు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై ప్రభుత్వం చిన్నచూపు తగదు.

- వెంకటరెడ్డియాదవ్, జెడ్పీఫ్లోర్ లీడర్.

మొండివైఖరితో ఏం చేయలేకపోతున్నాం



పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో ఉన్నంతలో అభివృద్ధి పనులు చేశాం. పెద్ద పెద్ద పనులు చేద్దామంటే ప్రభుత్వం మొండివైఖరి కారణంగా ఏమీ చేయలేకపోతున్నాం. ప్రజల దాహార్తి కోసం చేపట్టిన పనులను అర్ధాంతరంగా నిలిపివేయడంతో దీనికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

- కొండవీటినాగభూషణం, మునిసిపల్ మాజీ చైర్మన్

9,10 తేదీల్లో సీఎం కుప్పం పర్యటన

కుప్పంరూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో 9వ తేదీ నుంచి రెండు రోజులుపాటు పర్యటించనున్నారు. 9వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు హెలిక్యాప్టర్ ద్వారా రామకుప్పం మండలం ననియాల వద్ద ఏర్పాటు చేసి హెలిప్యాడ్‌కు చేరుకుంటున్నారు. 1.30కు మధ్యాహ్న భోజనం, 2 గంటలకు ననియాలలో రూ.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న టూరిజం పనులకు శంకుస్థాపన చేయనున్నారు. 2.05కు రూ.5 కోట్ల వ్యయంతో రామకుప్పంలో నిర్మించనున్న మోడల్ స్కూల్ భవనాలకు శంకుస్థాపన చేస్తారు. 2.10కి రామకుప్పంలో రూ.2.68 కోట్లతో చేపట్టనున్న ఓడీఎఫ్ పనులకు, 2.15కు రూ.142 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. 3 గంటలకు ననియాలలో జరిగే జన్మభూమి గ్రామసభలో పాల్గొంటారు. రాత్రి 7కు రోడ్డు మార్గంలో కుప్పంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి చేరుకుంటారు. 9 గంటలకు పార్టీ కోర్ కమిటీ సభ్యులతో సమావేశమవుతారు. రాత్రి అక్కడే బస చేస్తారు.10వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అనంతరం పీఈఎస్ కళాశాల హెలిఫ్యాడ్ నుంచి విజయవాడకు బయలుదేరి వెళతారు.

తిరుమలలో చిన్నారి మృతి

- 29న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి
- విచారణకు ఆదేశించిన టీటీడీ సీవీఎస్ఓ రవికృష్ణ

సాక్షి, తిరుమల:విశాఖపట్నం జిల్లా అనకాపల్లికి చెందిన చిన్నారి నక్షత్ర (1) తిరుమలలో డిసెంబరు 29వ తేదీన మృతి చెందిన ఘటన ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. తోట నూకా అప్పారావు, లోకరత్నం దంపతులు తమ కూతురు నక్షత్రతో కలిసి డిసెంబరు 28వ తేదీన అలిపిరి కాలిబాట మార్గంలో తిరుమలకు చేరుకున్నారు. ఏకాదశి దర్శనానికి వెళ్లాలని ప్రయత్నించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో అదే రోజు మధ్యాహ్నం సర్వదర్శనం క్యూలో వెళ్లి తక్కువ సమయంలోనే శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తమ కుమార్తె కొంత అస్వస్థతకు లోనైనట్టు గుర్తించారు. రాత్రి యాత్రిసదన్ –4లో బస చేశారు. 29వ తేదీ ఉదయం 6 గంటలకు నిద్రలేచి చూడగా ఆ చిన్నారి ఉలుకూపలుకూ లేకపోవడంతో అశ్విని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. బాధితులను అదేరోజు టీటీడీ అంబులెన్స్‌లో సొంతూరికి పంపారు. ఆ ఘటనపై బాధితులు ఎవరికీ, ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. తోపులాట ఘటనల్లో ఆ చిన్నారి మృతి చెందినట్టు గురువారం ప్రసార మాధ్యమాల్లో ప్రచారం కావడంతో టీటీడీ సీవీఎస్ఓ ఆకే రవికృష్ణ స్పందించారు. మృతురాలి తండ్రి అప్పారావుతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై విచారణ చేయాలని విజిలెన్స్ వింగ్ వీఎస్ఓ సదాలక్ష్మిని ఆదేశించారు.

దేవరాజులు మరణం తీరనిలోటు



దేవరాజులు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జంగాలపల్లె శ్రీనివాసులు

గుడిపాల: దేవరాజులు మరణం పార్టీకి తీరనిలోటని వైఎస్‌ఆర్ సీపీ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు జంగాలపల్లె శ్రీనివాసులు, ఆ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాపిశెట్టిపల్లె దళితవాడకు చెందిన వైఎస్‌ఆర్ సీపీ నాయకుడు దేవరాజులు(63) గురువారం మరణించారు. ఆయన మృతదేహానికి జంగాలపల్లె నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, నాయకులు ఫ్రాంక్లీన్, జయరట్, దీనదయాళ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు



అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న మాతృసేవ సమితి సభ్యులు

చిత్తూరు రూరల్: స్థానిక సంతపేటలోని మేదరవీధిలో బుధవారం రాత్రి ఓ వ్యక్తి (35) మృతి చెందాడు. స్థానికుల నుంచి ఈ సమాచారం అందుకున్న మాతృసేవా సమితి సమితి నిర్వాహకులు అక్కడికి చేరుకున్నారు. ఆ మృతదేహానికి గురువారం సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.కార్యక్రమంలో నిర్వాహకులు కరుణాకరన్, జహింగీర్‌ఖాన్, మధుబాబు, దైవాశికమణి, పూల ధనమ్మ పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లికి చెందిన మనోహర్ (50) గురువారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికుల కథనంమేరకు వివరాలు. మనోహర్‌కు గుండెపోటు వచ్చినట్లు గ్రహించిన కుటుంబీకులు చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారని తెలిపారు. అంతలోపే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతి చెందిన వ్యక్తి ఇద్దరు కూమార్తెలు ఉన్నారు.

పల్లెల్లో కనిపించని వనం



పల్లెల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించడం మాటలకే పరిమితమైంది. పల్లెవనం పేరిట పార్కుల ఏర్పాటు లక్ష్య సాధనకు దూరంగా ఉన్నారు. నిధులకు ఇబ్బంది లేకున్నా, ప్రభుత్వ సంకల్పం అంతవరకే పరిమితమైంది.

పంచాయతీలు	
1,363	
ఎంపిక	ఏర్పాటు
50	1

చిత్తూరు కార్పొరేషన్:

పల్లె ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సంకల్పించారు. మొక్కల పెంపకంతో వాతావరణ సమతౌల్యాన్ని కాపాడం, ప్రజల వ్యాహ్యాళికి సదుపాయం కల్పించాలనేది లక్ష్యం.జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన పల్లెవనం కార్యక్రమం ముందుకు సాగడం లేదు. ఈ ఏడాది మార్చిలోపు 50 పల్లెవనాలు ఏర్పాటు చేయాలని అధికారులు లక్ష్యంగా ఎంచుకున్నారు. ఇప్పటి వరకు కేవలం ఒకటి మాత్రమే ఏర్పాటు చేశారు.

ఇదీ ఉద్దేశం

పంచాయతీలోని హెక్టార్ ప్రభుత్వ స్థలంలో మొక్కలు నాటడం, గ్రామీణులు కూర్చోవడానికి సిమెంటు బల్లలు, వాకింగ్‌ట్రాక్, ఆడుకోవడానికి వసతులు ఏర్పాటు చేయాలనేది పల్లెవనం ఉద్దేశ్యం.

ఒకటే ఏర్పాటు

జిల్లాలోని 1,363 పంచాయతీల్లో 50 పంచాయతీలను ఎంపిక చేశారు. 2018 మార్చిలోపు ఎంపిక చేసిన ప్రాంతాల్లో పల్లెవనం ఏర్పాటు చేయాలనేది లక్ష్యం. ఇప్పటికి మొగరాల పంచాయతీలో మాత్రమే కలెక్టర్ ప్రారంభించారు.

నిధుల కేటాయింపు

పల్లెవనం అభివృద్ధికి రూ.50 వేల వరకు ఖర్చు చేసేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఆ లెక్కన రూ.25 లక్షలతో గ్రామాల్లో పార్కు వాతవారణ కల్పించాలని ప్రయత్నిస్తున్నా ఫలితం రావడం లేదు. సర్పంచ్‌లు ఆసక్తి చూపకపోవడంతో పల్లెవనం పడకేసింది. పల్లెవనం ద్వారా 7,500–10వేల మొక్కలు నాటాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికీ 150 మొక్కలు మాత్రమే నాటారు. ఎంపిక చేసిన పంచాయతీల్లో పల్లెవనం ఏర్పాటు కోసం సర్పంచులతో మాట్లాడడం. అటవీశాఖ పరంగా ఏర్పాటుకు మేము సిద్ధంగా ఉన్నామని సోషల్‌ఫారెస్టు డీఎఫ్‌ఓ శ్రీనివాసులు తెలిపారు.



ఎండిన మొక్కల మొదళ్లు కత్తిరించిన సిబ్బంది

మొక్కలు ఎక్కడయ్యా..!

చిత్తూరు రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం–మనం కార్యక్రమంలో జిల్లాలో కోటి మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. నాటిన మొక్కలను జీఫీఆర్‌ఎస్‌తో లెక్కలు కూడా చేశారు. ఇందులో భాగంగా రెండు నెలల క్రితం చిత్తూరు మండలం నల వెంకటయ్యగారిపల్లెకు వేల మొక్కలు కేటాయించారు. పైగా అవి విలువైనవి, పెద్ద పెద్దవిగా ఉండడం గమనార్హం. పట్టించుకునే వారు లేక, దించిన చోటే మొక్కలు ఎండిపోయాయి. వాటిని అక్కడే అలాగే వదిలేశారు. జన్మభూమి కార్యక్రమం కోసం అధికారులు ఆ గ్రామానికి వస్తారని గ్రహించిన క్షేత్ర స్థాయి అధికారులు మొక్క అడుగు భాగం కత్తిరించి మిగతా వాటిని అక్కడి వదిలేశారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ప్రచార ఆర్భాటం మినహా ఆచరణలో చిత్తశుద్ధి ఉండదనడానికి ఇది కూడా ఓ మచ్చుతునక.

సమస్యలపై నిలదీసిన జనం

చిత్తూరు కల్చరల్: ఇళ్ల కోసం అధికారులను ప్రజలు నిలదీశారు. ఇంటి కోసం ఇబ్బంది పడుతున్నా, స్పందించరా అని 12వ వార్డులో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు నగరంలోని 12,13, 14, 15, 16, 48వ వార్డులో జన్మభూమి–మా ఊరు సభలు గురువారం నిర్వహించారు. 12వ వార్డులో ఉదయం జనం లేక 11 గంటల సభ ప్రారంభమైంది. జనాల కోసం అధికారులు నానా హైరానా పడ్డారు. అపార్ట్‌మెంట్లు వద్దని ప్రశాంత్ నగర్, మురకంబట్టు ప్రాంతాల్లో ఇల్లు అవసరం లేదని తేల్చి చెప్పారు. తాము ఉంటున్న పరిసరాల్లో నిర్మించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులు జరగలేదని కన్నికాపురంలో శూన్యమని నిరసన వ్యక్తం చేశారు. సభలో పాల్గొన్న నగర మేయర్ కఠారి హేమలత సమస్యలపై ప్రశ్నించే హక్కు మీకు ఉందన్నారు. ఇళ్ల విషయంపై అధికారులతో మాట్లాడి, అర్హులకు న్యాయం చేస్తామన్నారు. 13,14, 15వ వార్డుల్లో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సభల్లో కమిషనర్ బాలసుబ్రమణ్యం, డిప్యూటీ మేయర్ సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం లేదే..

గుడిపాల: మండలంలోని 189–కొత్తపల్లె, శ్రీరంగంపల్లె పంచాయతీలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. చిత్తూరు ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. మందిక్రిష్ణాపురం పంచాయతీలో ప్రజలు జన్మభూమి కో–ఆర్డినేటర్ అనీల్‌కుమార్, బొమ్మసముద్రం కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌చంద్రశేఖర్‌ను నిలదీశారు. గ్రామానికి నాలుగు నెలల నుంచి ఆర్టీసీ బస్సు రావడం లేదు. ఒక్కరు కూడా పట్టించుకోరా అని నిలదీశారు. పింఛన్లు,, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వలేదని ఇటువంటి జన్మభూమి తమకెందుకన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బెన్నురాజ్, ఎంపీడీఓ మల్లికార్జున, స్పెషల్‌ఆఫీసర్ సాయినాథ్, అధికారులు పాల్గొన్నారు.



12 వార్డులో వెలవెలబోయిన జన్మభూమి సభ



సమస్యలపై నిలదీస్తున్న జనం

వెండితెర తెలుగు/తమిళం



ఎంఎస్‌ఆర్	:	ఎంసీఏ
చాణుక్య	:	ప్రాజెక్టు – 2 (ఇ)
విజయలక్ష్మి	:	జూమంజీ – 2
దేవి	:	ఒక్క క్షణం
రాఘవ	:	2 కంట్రీస్
ఆనంద	:	వేలక్కారన్ (త)
గురునాథ	:	హలో
వెంకటేశ్వర	:	సక్కపోడు రాజా (త)

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula

The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$


- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2 + x_1}{k+1}, \frac{ky_2 + y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1 + x_2 + x_3}{3}, \frac{y_1 + y_2 + y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression

$$= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$$

- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $= \frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $= \frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC =

$$= \sqrt{s(s-a)(s-b)(s-c)} \text{ where } s = \frac{a+b+c}{2}$$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m = \frac{y_2 - y_1}{x_2 - x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)

given ratio 2 : 3 = $m_1 : m_2$

Let P(x, y) be the required point

Using the section formula

$$P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$\Rightarrow \left(\frac{2(4) + 3(-1)}{2+3}, \frac{2(-3) + 3(7)}{2+3}\right)$$

$$\Rightarrow \left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right) \Rightarrow \left(\frac{5}{5}, \frac{15}{5}\right) \Rightarrow (1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP = \frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP = \frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB} = \frac{3}{7}$

$\frac{AP}{AP + PB} = \frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB} = \frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4

A= (–2, –2); B = (2, –4)

∴ Coordinates of P are

$$\left(\frac{3(2) + 4(-2)}{3+4}, \frac{3(-4) + 4(-2)}{3+4}\right)$$

$$P(x, y) = \left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right) \Rightarrow \left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5, -2) = \left(\frac{\frac{x}{2} + x + 1}{2}, \frac{\frac{y+1}{2} + y - 3}{2}\right)$$

$$\Rightarrow \frac{\frac{x}{2} + x + 1}{2} = 5 \Rightarrow \frac{x + 2x + 2}{4} = 5$$



$\Rightarrow 3x+2 = 20 \Rightarrow x = 6$

$$\frac{\frac{y+1}{2} + y - 3}{2} = -2 \Rightarrow \frac{y + 1 + 2y - 6}{4} = -2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) =

$$\left(\frac{x_1 + x_2 + x_3}{3}, \frac{y_1 + y_2 + y_3}{3}\right)$$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

$$\text{i.e. } (0,0) = \left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$$

$$(0,0) = \left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right) \Rightarrow \frac{5+x}{3} = 0 \Rightarrow x = -5$$

$\frac{y+1}{3} = 0 \Rightarrow y = -1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.

Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)

So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

$$\text{i.e. } \left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right) = \left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$$

$$\Rightarrow \left(\frac{15}{2}, \frac{5}{2}\right) = \left(\frac{8+p}{2}, \frac{5}{2}\right) \Rightarrow \frac{8+p}{2} = \frac{15}{2}$$

$\Rightarrow p = 15 - 8 = 7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)

slope of AB =

$$\frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{(1.3) - (-3.7)}{-2.4 - (-1.4)}$$

$$= \frac{1.3 + 3.7}{-2.4 + 1.4} = -5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{-2 - 8}{(-2) - (-2)} = \frac{-10}{0} =$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$$

$$= \frac{1}{2}\left|0(0-2) + 3(2-0) + 0(0-0)\right|$$

$= \frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$= \frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1) + 0 + (-5)}{3}, \frac{3+4+2}{3}\right) = (-2,3)$$

Since G lies on the median x–2y + k = 0,

⇒ Coordinates of G satisfy its equation

∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)

Slope of $\overline{PQ}$ is 2

$$\text{i.e. } 2 = \frac{y_2 - y_1}{x_2 - x_1} \Rightarrow 2 = \frac{3-5}{x-2} \Rightarrow 2 = \frac{-2}{x-2}$$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)

Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore \left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right) = (1, -3) \Rightarrow \frac{x+4}{2} = 1$$

$$\Rightarrow \frac{x+4}{2} = 1 \Rightarrow x + 4 = 2 \Rightarrow x = -2$$

$$\Rightarrow \frac{y-1}{2} = -3 \Rightarrow y = -5$$

∴Other end point of daimeter is (–2, –5)

చిత్తూరు | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జడ్పీహెచ్ఎస్.

డీఎస్సీ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ
2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
4) ఆర్థ్రోపోడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్ఠవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు
2) బద్దె పురుగులు 3) వానపాములు
4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్
3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
3) ఫంజై 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజై 2) మొనీరా
3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి
3) ఉపజాతి 4) కుటుంబం

8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్
3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం
2) పుష్ప లక్షణం 3) ఆవాసం
4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం
3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజై
3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా
3) ఫంజై 4) ఎనిమేలియా

14. ఫంజై రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపోడ
3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట
2) మొలస్కా 3) అనెలిడ
4) ఆర్థ్రోపోడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా
3) ఆర్థ్రోపోడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
3) మొలస్కా 4) ఆర్థ్రోపోడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758
3) 1859 4) 1885

21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగరికేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె
3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం
2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్
3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు
సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ
3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్సన్, మేయర్
2) ఫ్లోరీ, చైన్ 3) హార్వే, ఫలాడే
4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి
3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి
3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
1) నెహేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్షోవ్
గ్రంథం
i) ఆమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, ఆల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్
3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్షోవ్
2) థియోడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) ప్లాంటె 4) ఫంజై

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపోడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. 'మున్‌జెల్లి' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర
3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
3) ఫంజై 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2O)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదార్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండటం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఏప్రిల్ 8న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

నిమ్మనపల్లె: నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో ఆరో తరగతి అడ్మిషన్లకు ఏప్రిల్ 8న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనంత చౌడప్ప తెలిపారు. శుక్రవారం నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి గడువు వచ్చేనెల 16వ తేదీ అని పేర్కొన్నారు. మొత్తం 80 సీట్లకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, మెరిట్ సాధించిన విద్యార్థులకు రిజర్వేషన్లకు అనుగుణంగా ఏప్రిల్ 20న అడ్మిషన్లు కల్పిస్తామని తెలిపారు. దరఖాస్తులు మోడల్ స్కూల్‌లో లభిస్తాయన్నారు. ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫామ్ , మధ్యాహ్న భోజన వసతి ఉంటుందని తెలిపారు. ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన ఉంటుందని, రానున్న విద్యాసంవత్సరం నుంచి బాలికలకు హాస్టల్ వసతికూడా అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు.

ఇగ్నో దరఖాస్తులకు గడువు పొడిగింపు

తిరుపతి అన్నమయ్య సర్కిల్: పద్మావతి మహిళా వర్సిటీలోని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జనవరి–2018 అడ్మిషన్లకు సంబంధించి అన్ని కోర్సుల ప్రవేశ దరఖాస్తుల గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్టు స్టడీ సెంటర్‌కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.సావిత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ రెండు, మూడవ సంవత్సరాల ఫీజులు, సెమిస్టర్ ఫీజులు ఈనెల 31వ తేదీ లోపు చెల్లించాలని తెలిపారు. వ్యవసాయ ఆధారిత కోర్సులకు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, పట్టణ ప్రాంతాల్లోని బీపీఎల్ (దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న) కేటగిరి విద్యార్థులకు 50 శాతం రాయితీ ఉం టుందని చెప్పారు. చేనేత కార్మికుల పిల్లలకు ఆయా కోర్సుల్లో ఉచిత ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. మీ–సేవా కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు మహిళా వర్సిటీలోని ఇగ్నో కేంద్రంలో లేదా 0877–2284593 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సీపీఎస్ రద్దు కోసం 9న ధర్నాలు

- ఫిబ్రవరి 10న కలెక్టరేట్ వద్ద మహాధర్నా
- నూతనంగా పెన్షన్ సాధన సమితి ఏర్పాటు

చిత్తూరు ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) విధానం రద్దు కోరుతూ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ నెల 9వ తేదీన పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ కృష్ణమనాయుడు తెలిపారు. గురువారం నగరంలోని ఎన్‌జీఓహోంలో పెన్షన్ సాధన సమితిని నూతనంగా ఏర్పాటు చేసి, జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగుల కుటుంబాల భద్రత గాలిలో దీపంలా మారిందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనే ఏకైక డిమాండ్‌తో తమ సమితి పోరాటం చేస్తుందని చెప్పారు. జేఏసీ జిల్లా కార్యదర్శి గంటామోహన్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని రాజకీయపక్షాలు సీపీఎస్ రద్దు కోసం ముందుకురావాలన్నారు. సీపీఎస్ విధానంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి లాభం లేదని తెలిపారు. ఫిబ్రవరి 10న కలెక్టరేట్ ఎదుట మహాధర్నాను చేపడుతామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జేఏసీ కోశాధికారి కుమారస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ

పెన్షన్ సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా కృష్ణమనాయుడు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా పురుషోత్తం, జీవిరమణ, కుమారస్వామియాదవ్, చెంగల్రాయమందడి, వెంకటరత్నం, రవీంద్రరెడ్డి, సమీర్, లోకేష్‌బాబు, రాఘవులు, రఘు, రమేష్, తదితరులు ఎన్నికయ్యారు.

రాష్ట్రం అంగీకరిస్తే రైల్వే పనులు వేగవంతం

- జిల్లాలో రైల్వేగేట్ రహిత రవాణా
- ఎయిర్‌పోర్టు తరహాలో ప్రయాణికులకు సౌకర్యాలు
- కాట్పాడి డబ్లింగ్‌కు రూ.843 కోట్లతో ప్రతిపాదనలు
- తిరుపతి పర్యటనలో రైల్వే జీఎం వీకే యాదవ్



రైల్వే స్టేషన్ వద్ద తనిఖీలు చేస్తున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్

తిరుపతి అర్బన్: తిరుపతి మెయిన్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యానికి అంగీకారం తెలపాల్సి ఉందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ వెల్లడించారు. తిరుపతి, నెల్లూరు రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పనులపై గురువారం తిరుపతిలో రైల్వే ఇంజినీరింగ్, టీటీడీ, మున్సిపల్ అధికారులతో జీఎం సుదీర్ఘంగా సమావేశమయ్యారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ తిరుపతిని ఆధునీకరించే పనులకు రైల్వే శాఖ అన్ని చర్యలు పూర్తి చేసిందన్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుత రైల్వే స్టేషన్‌తో సమానంగా దక్షిణం వైపు అభివృద్ధిని పరుగులు పెట్టించనున్నట్టు వెల్లడించారు. ప్రయాణికులకు ఎయిర్‌పోర్టు తరహాలో సౌకర్యాలు, సేవలు అందిస్తామన్నారు. దక్షిణం వైపునకు అనుసంధానంగా అభివృద్ధి చేయనున్న నాలుగులేన్ల రోడ్డు, రైల్వేస్టేషన్‌కు రెండు వైపులా ఉన్న రైల్వేగేట్ల వద్ద అండర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం కావాలన్నారు. ఎంత త్వరగా అంగీకరిస్తే అంత త్వరగా పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఒక అండర్ బ్రిడ్జికి రైల్వేశాఖ 50 శాతం నిధులు, మరో బ్రిడ్జికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు మంజూరు చేయాలని తెలిపారు. ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణానికి రూ.48 కోట్లతో అంచనాలు పూర్తి చేసినట్టు చెప్పారు. తిరుపతిలోని రెండు రైల్వేగేట్లతో సహా చిత్తూరు హైవే, యూనివర్సిటీల వద్ద ఇబ్బందిగా ఉన్న రైల్వేగేట్ల సమస్యను పరిష్కరించే దిశగా ఓవర్ బ్రిడ్జిలు లేదా అండర్ బ్రిడ్జిలు నిర్మిస్తామని తెలిపారు. రైల్వే వీఐపీ లాంజ్‌లో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా చైర్మన్ నరసింహయాదవ్ హాజరయ్యారు.

జ్ఞాన శాస్త్ర రంగాల్లో ఉపాధి అవకాశాలు

- శ్రీవిద్యానికేతన్‌లో ఘనంగా ప్రారంభమైన ఐసీసీఎస్ఏఐ–2018



చంద్రశేఖర్ పమ్మిని సన్మానిస్తున్న కళాశాల ప్రతినిధులు

చంద్రగిరి: కృత్రిమ మేధస్సు, జ్ఞాన శాస్త్ర రంగాల్లో ఉపాధి అవకాశాలకు కొదవలేదని యూనివర్శిటీ ఆఫ్ అలహాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ పమ్మి తెలిపారు. మండల పరిధిలోని శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో శాస్త్ర సాంకేతిక విభాగం(డీఎస్‌టీ) ఆర్థిక పోత్సాహంతో గురువారం ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కాగ్నిటివ్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఐసీసీఎస్ఏఐ–2018) సదస్సు ప్రారంభమైంది. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిశోధనల్లో కృతిమ మేధస్సుకు సమాజంలో సముచిత స్థానం ఉందన్నారు. భవిష్యత్తులో మానవ దైనందిన జీవితంలో కృత్రిమ మేధస్సు ఒక భాగం కానుందని, ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. రెండు రోజుల పాటు నిర్వహించే సదస్సుకు విద్యార్థులు హాజరై కృత్రిమ పరిశోధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ కృష్ణమాచారి మాట్లాడుతూ కృత్రిమ పరిశోధనలపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సుకు దేశంలో నుంచి సుమారు 150 మంది అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇటువంటి గొప్ప సదస్సును శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల్లో నిర్వహించినందుకు కళాశాల చైర్మన్, ప్రముఖ నటుడు మంచు మోహన్‌బాబు, సీఈఓ మంచు విష్ణు, ప్రత్యేకాధికారి గోపాలరావుకు అభినందనలు తెలిపారు. అనంతరం చంద్రశేఖర్ పమ్మిను కళాశాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భగవానులు, సీఓఓ సుదర్శన్, రవిశేఖర్, నరేంద్ర, నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

12న శిల్పారామంలో యువ మహోత్సవం

తిరుచానూరు: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో ఈ నెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని యువ మహోత్సవం నిర్వహించనున్నట్లు సెట్విన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్.లక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ యువ మహోత్సవంలో జిల్లాలోని యువత పాల్గొనాలని కోరారు. 18 నుం చి 35ఏళ్లలోపున్న యువతీ యువకులకు ముగ్గుల పోటీలు, గ్రామీణ క్రీడలు, గాలిపటాలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్, రూరల్ సాహిత్యం వంటి విభిన్న అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చాటిన యువతకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ యువ మహోత్సవంలో పాల్గొనదలచిన యువత ఈ నెల 10వ తేదీ లోపు తిరుపతి అలిపిరిరోడ్డులోని సెట్విన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ యువతలో దాగున్న కళలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు యువ మహోత్సవం చక్కని వేదికని తెలిపారు. వివరాలకు 0877–2286921 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



మహారాష్ట్ర మంత్రికి స్వాగతం పలుకుతున్న నరసింహులు

తిరుపతిలో దక్షిణాది రాష్ట్రాల ఆర్యవైశ్యుల సభ

తిరుపతి సెంట్రల్: దక్షిణాది రాష్ట్రాల ఆర్యవైశ్యుల మహాసభను వచ్చే నెల 18న తిరుపతిలో నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మహాసభ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు, మహారాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి సుధీర్ ముంగటివార్ గురువారం మీడియాకు వెల్లడించారు. శ్రీవారిని దర్శించుకునేందుకు గురువారం తిరుపతికి చేరుకున్న సుధీర్‌కు వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ(వామ్) రాయలసీమ జోన్ చైర్మన్ దిండుకుర్తి నరసింహులు స్వాగతం పలికారు.

తిరుపతి అర్బన్: తపాలా శాఖ ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లో వివిధ పోస్టులను స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేసేందుకు నియామక ప్రకటన జారీ చేసినట్టు తపాలా అధికారులు తెలిపారు. పోస్టల్ అసిస్టెంట్/ సార్టింగ్ అసిస్టెంట్, పోస్టుమెన్, మల్టీటాస్కింగ్‌స్టాఫ్ పోస్టులు ఉన్నాయన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు

తపాలాలో స్పోర్ట్స్ కోటా నియామకాలు

వీటిల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. నోటిఫికేషన్ వివరాలు, దరఖాస్తులు www. indiapost. gov. in/ www. appost. in ద్వారా పొందవచ్చునని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను విజయవాడలోని చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ (నియామక విభాగం) చిరునామాకు ఈనెల 30వతేదీలోగా చేరేటట్టు స్పీడ్‌పోస్టు/ రిజిస్టర్ పోస్టు ద్వారా మాత్రమే పంపాలని కోరారు.

ఇక తిరుమలకు
సీసీ కెమెరా భద్రత

సాక్షి, తిరుమల: తిరుమల భద్రతకు సీసీ కెమెరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని టీటీడీ విజిలెన్స్ విభాగం నిర్ణయించింది. రూ.4.2ట్ల అంచనాలతో పనులు చేపట్టనుంది. మొత్తం 1,400 కెమెరాలు అమర్చనున్నారు. సోమవారం నుంచి సీసీ కెమెరాలు అమర్చే పనులు ప్రారంభించనున్నారు. గురువారం సీవీఎస్‌ఓ ఆకే రవికృష్ణ, వీఎస్‌ఓలు రవీంద్రారెడ్డి, సదాలక్ష్మితో కలసి సీసీ కెమెరాల ఏర్పాటు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏవీఎస్‌ఓ కూర్మారావు, సీఐ వెంకటరవి వారివెంట ఉన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సీవీఎస్‌ఓ రవికృష్ణ, రవీంద్రారెడ్డి, సదాలక్ష్మి

T I R U P A T I C I T Y
www.sakshi.com
సాక్షి తిరుపతి సిటీ
శుక్రవారం 5-1-2018





పోషకాహారం కోసం బారులు తీరిన రోగులు

రుయాలో మెనో

రుయాలో రోగులకు అందాల్సిన పోషకాహారం వైద్య ఆరోగ్యశాఖ వైఫల్యంతో దూరమవుతోంది. 2011 నాటి నిత్యవసర సరకుల ధరలు కొనసాగించడం...ఆ ధరలతో డైట్ ఫుడ్ సరఫరా చేయలేక కాంట్రాక్టర్లు చేతులెత్తేయడంతో రోగులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. పెద్దాస్పత్రులను పర్యవేక్షించాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో రోగులు చాలీచాలనీ ఆహారంతోనే సరిపెట్టుకుంటున్నారు.

- రోగుల పోషకాహారం మెనూలో భారీ కోత
- 2011 ధరలే కొనసాగించడమే కారణం
- అమలు చేయలేక చేతులెత్తేస్తున్న కాంట్రాక్టర్లు
- అర్ధాకలితో అలమటిస్తున్న రోగులు

తిరుపతి (అలిపిరి): రుయాలో రోగులకు క్రమం తప్పకుండా అందాల్సిన డైట్ ఫుడ్‌లో భారీ కొత విధిస్తున్నారు. 2011 నాటి ధరలే కొనసాగుతుండడంతో కాంట్రాక్టర్లు చేసేదిలేక మెనూలో కోత విధిస్తున్నారు. రుయా ఆస్పత్రికి నెలకు కందిపప్పు కింద టీటీడీ అందిస్తున్న రూ.25వేల సాయం అందకపోవడంతో పేద రోగులకు పౌష్టికాహారం అందించలేక కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. ఆస్పత్రిలోని వివిధ వార్డుల్లో

▶ మిగతా IIలో



ఇన్‌పేషెంట్ రోగులు: 800
వీరిలో ఆరోగ్యశ్రీ రోగులు: 200
మెటర్నిటీ ఆస్పత్రిలో రోగులు: 300

ఫార్మా-డి విద్యార్థుల
ఆందోళన ఉధృతం



సర్టిఫికెట్ జెరాక్స్‌లను తగులబెడుతున్న విద్యార్థులు

తిరుపతి (అలిపిరి)/అన్నమయ్య సర్కిల్: ఉపాధి అవకాశాలు కల్పించాలని ఫార్మా-డి విద్యార్థులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహారదీక్షలు గురువారంతో 9వ రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఆందోళన ఉధృతం చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థులు కార్పొరేషన్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరారు. హెడ్ పోస్టాఫీసుకు చేరుకుని 600 పోస్టుకార్డులను ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడుకు పోస్ట్ చేశారు. యూనివర్సిటీలు జారీ చేసిన సర్టిఫికెట్ జెరాక్స్‌లను తగుల పెట్టారు. సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నడిరోడ్డుపై పుస్తక పఠనం చేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

మా గోడు వినిపించదా!

ఫార్మా-డి విద్యార్థులు చేస్తున్న నిరాహారదీక్షను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎలాంటి ఉద్యోగాలులేక బతుకు భారంగా మారి ఆత్మహత్యా ఆలోచనా స్థాయికి ఫార్మా-డి విద్యార్థులు చేరుకుంటున్నారని వాపోయారు. 200 మంది విద్యార్థినులు 9 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్నా పాలకులకు కనికరం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆమరణ నిరాహారదీక్షకు పాల్పడుతామని హెచ్చరించారు.

తెలీదు మాకు
వెలుగేదో.. చీకటేదో



అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని గురువారం అన్నమాచార్య కళామందిరంలో నిర్వహించిన సంగీత విభావరిలో పాటలు పడుతున్న అంధులు - తిరుపతి కల్చరల్

ఆరు గంటల్లో శ్రీవారి దర్శనం

సాక్షి, తిరుమల: తిరుమలలో గురువారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. సాయంత్రం 6 గంటల వరకు 42,761 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 18 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 6 గంటలు, టైంస్లాట్‌లోని కాలిబాట భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. హుండీ కానుకలు రూ.2.24 కోట్లు అందాయి.

శ్రీవారి ట్రస్టులకు రూ.26.15 లక్షల విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ట్రస్టులకు గురువారం రూ.26.15 లక్షలు విరాళంగా అందింది. ఇందులో నిత్యాన్న ప్రసాదం ట్రస్టుకు రూ.24.15 లక్షలు, విద్యాదానం ట్రస్టుకు రూ.లక్ష, బర్డ్ ట్రస్టుకు రూ.లక్ష ఇచ్చారు. భక్తులు డీడీలను స్థానిక దాతల విభాగంలో అధికారులకు అందజేశారు.

స్వరార్చన

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని ఆలయ నాదనీరాజనం వేదికపై గురువారం గాత్రకచేరి భక్తులను అలరించింది. న్యూఢిల్లీకి చెందిన అరుణశ్రీరామ్ ఈ గాత్రకచేరి నిర్వహించారు. పలువురు వాగ్గేయకారులు రచించిన భక్తిసంకీర్తనల్ని ఆమె సుమధురంగా ఆలపించారు. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



సీహెచ్.రామకృష్ణ తదితరులు



జీఎం వినోద్‌కుమార్ యాదవ్

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో నెల్లూరు ఎస్పీ సి.హెచ్.రామకృష్ణ, దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.

శ్రీవారికి మోటారుసైకిల్ విరాళం



సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారికి గురువారం మోటారు సైకిల్ విరాళంగా అందింది. రూ.2.5లక్షలు విలువ గల టీవీఎస్ అపాచి ఆర్‌ఆర్ 310 సీసీ మోటారు సైకిల్‌ను చెన్నై టీవీఎస్ సంస్థ విరాళంగా ఇచ్చింది. ఆ సంస్థ జాయింట్ ఎండీ సుదర్శన్ గురువారం ఆలయ డెప్యూటీఈఓ కోదండరామారావుకు తాళం అందజేశారు. డాలర్ శేషాద్రి, ట్రాన్స్‌పోర్టు డీఐ భాస్కర్‌నాయుడు ఉన్నారు. ఈసందర్భంగా వాహనాన్ని తొలిసారిగా డెప్యూటీఈఓ కోదండరామారావు నడిపారు.

శ్రీవారి ఆలయంలో సేవకుల గెంటివేత



సాక్షి, తిరుమల: శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు సేవ చేసేందుకు స్వచ్ఛందంగా వచ్చిన శ్రీవారి సేవకుల(భక్తులు)కు గురువారం అవమానం జరిగింది. నెల్లూరు జిల్లాకు చెందిన వెంటరాజు నేతృత్వంలో మొత్తం 5 బృందాలు ఈనెల 2వ తేదీన తిరుమల వచ్చాయి. గురువారం ఆ బృందం సన్నిధిలో సేవ చేస్తోంది. హఠాత్తుగా ఆలయంలోని ఓ అధికారి వెంకటరాజును మెడపట్టి వెనుక నుంచి బయటకు గెంటేశారు. హఠాత్తుగా జరిగిన ఈ ఘటనపై బాధితుడు టీటీడీ ప్రజా సంబంధాల విభాగానికి ఫిర్యాదు చేశారు. వారు పట్టించుకోకపోవడంతో సేవకుల విధులు బహిష్కరించారు.

అలాంటిదేమిలేదు: పీఆర్‌ఓ

తిరుమల ఆలయంలో శ్రీవారి సేవకుల గెంటివేత ఘటన జరగలేదని పీఆర్‌ఓ రవి తెలిపారు. ఆలయంలో సీసీ టీవీ ఫుటేజీని ఆలయ డెప్యూటీఈఓతో పాటు శ్రీవారి సేవకులు కూడా పరిశీలించారన్నారు.

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి

తిరుపతి అర్బన్: మహిళలను మసాజ్ పేరుతో లైంగిక వేధింపులకు గురిచేస్తున్న గాయకుడు గజల్ శ్రీనివాస్‌ను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రుద్రరాజు శ్రీదేవి డిమాండ్ చేశారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ గజల్ శ్రీనివాస్‌లాంటి వారు సమాజంలో సేవాకార్యక్రమాల పేరుతో చేస్తున్న అరాచకాలను ప్రభుత్వాలు కనిపెడుతూ ప్రజలకు రక్షణ కల్పించాలన్నారు. గజల్ శ్రీనివాస్ వ్యవహారంలో ఆధారాలతో సహా బాధిత మహిళ నిరూపిస్తే దాన్ని కూడా కొందరు పాలకులు దారిమళ్లించేందుకు ప్రయత్నించడం విడ్డూరమన్నారు. గజల్ శ్రీనివాస్‌పై కఠిన చర్యలు తీసుకోకుంటే మహిళలంతా ఉద్యమించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఆకాశవాణిలో నేటి కార్యక్రమాలు (103.2, 107.5 MHz)

తెల్లవారుజామున
3.00–6.00:తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సుప్రభాతం ప్రత్యక్ష ప్రసారం
ఉదయం
6.00: ప్రబోధ గీతం
6.05: ఆంగ్లంలో వార్తలు
6.10: భక్తి రంజని
6.30: ఖురాన్ సూక్తులు
6.35: చేనూ– సేద్యం
6.45: ప్రాంతీయ వార్తలు
6.55: సంస్కృత వార్తలు
7.00: ప్రసార విశేషాలు
7.05: వార్తలు
7.15:చరిత్ర సాగిన దారి:పుస్తక పఠనం50 వభాగం
7.45: రాగం భావం (సినీగీతాలు)
8.15: ఆంగ్లంలో వార్తలు
8.30: వార్తా వ్యాఖ్య
8.35:కర్ణాటక సంగీత కార్యక్రమం
9.00: వరదగుడి
9.30: ఆకాశవాణి సంక్రాంతి కథోత్సవం–2018
10.00: వివిధభారతి కార్యక్రమాలు
మధ్యాహ్నం
12.00: ఆంగ్లంలో వార్తలు
12.05: చంద్రగిరి
12.30: వార్తలు
12.40:హృద్యమైన పద్యం–యార్లగడ్డ బాలగంగాధరరావు ప్రసంగం
1.10 : పసిడిపంటలు
1.20: ప్రాంతీయ వార్తలు
1.30 మన్‌ఛాహే గీత్ (హిందీ పాటలు)
2.30:ఉత్తరాల తోటలో (శ్రోతలు ఉత్తరాలతో కోరిన తెలుగుపాటలు)
3.00: సఖీ సహేలి (హిందీ పాటలు)
4.00: శాస్త్రీయ సంగీత కార్యక్రమం
4.30 వనితాలోకం
సాయంత్రం
5.00: మీ మాట– మీ పాట
5.30:యువవాణి
6.00: ఆంగ్లంలో వార్తలు
6.05: ప్రసార విశేషాలు
6.10: సంస్కృత వార్తలు
6.15: ప్రాంతీయ వార్తలు
6.25: రంగస్థల పద్యాలు
6.45: తిరుప్పావై 20 వ పాశురం
7.05: వార్తలు
7.15: కిసాన్ వాణి
7.45: వికాసభారతి
8.00: ప్రాంతీయ వార్తలు
8.10:హలో ఆకాశవాణి
9.00: ఆంగ్లంలో వార్తలు
9.30:హరికథ
10.00: ఈ పాట మధురం
11.00:ప్రసార సమాప్తి

రుయాలో మె'నో'

▶ Iవ పేజీ తరువాయి

ఇన్‌పేషెంట్ కింద 800 మందికిపైగా రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. వీరిలో ఆరోగ్యశ్రీ కింద 200 మంది రోగులు ఉంటారు. ఇక ప్రభుత్వ మెటర్నిటీ ఆస్పత్రిలో 300 మంది ఇన్‌పేషెంట్లు ఉన్నారు.

రుయా పరిధిలో అమలు కాని పథకాలు

జిల్లాలోని పెద్దాస్పత్రుల్లో వైద్య సేవలు పొందే రోగులకు ఆల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి పూట భోజనాన్ని (డైట్) ఉచితంగా అందిస్తున్నారు. వైద్య సేవలకు అనుగుణంగా సాధారణ డైట్‌రూ.39 హైప్రొటీన్ డైట్‌కు రూ.56 అమలవుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో రోగులకు డైట్‌కు రూ.100, జననీ శిశు సురక్ష పథకం(తల్లి,బిడ్డకు) డైట్‌కు రూ.100 చొప్పున ప్రభుత్వం మంజూరు చేస్తోంది. కర్నూలు, విశాఖ, అనంతపురం, కాకినాడ, గుంటూరు వంటి పెద్దాస్పత్రుల్లో ఈ రూ.100 డైట్ అమలవుతున్నా రుయా, మెటర్నిటీలలో ఈ పథకం అమలు కావడం లేదు. సాధారణ రోగులకు ఇస్తున్న ఆహారాన్నే ఎన్టీఆర్ వైద్యసేవ, జననీ శుశు సురక్ష పథకం కింద కాన్పుల ఆస్పత్రిలోని ఇన్‌పేషెంట్‌లకు అందిస్తున్నారు. రుయా, మెటర్నిటీ అధికారుల నిర్లక్ష్యం వల్లే పథకాలు అమలు కావడం లేదన్న విమర్శలు ఉన్నాయి



ఆగిన టీటీడీ సాయం

రుయా ఆస్పత్రి రోగులకు ఇచ్చే డైట్ ఫుడ్‌లో కందిపప్పు కొనుగోలు కోసం రూ.25వేలు సాయం అం దించేది. రెండేళ్లుగా ఈ సాయం అందడం లేదు. రుయాలో గత డైట్ ఫుడ్ కాంట్రాక్టర్‌కు రెండేళ్లకు సంబంధించిన కందిపప్పు బిల్లులు మంజూరు కాలేదు. నాలుగు నెలల క్రితం కాంట్రాక్ట్ మారింది. కొత్త కాంట్రాక్టర్ కూడా కందిపప్పు బిల్లులు టీటీడీ మంజూరు చేయకపోవడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

చేసేదేమిలేక....

బహిరంగ మార్కెట్‌లో సాధారణ భోజనం రూ.70పై మాటే.. ఇక పిండి కొద్దీ రొట్టె అన్న చందంగా రూ.100 నుంచి రూ.200 వరకు కూడా పలుకుతుంది. ఒక పూట భోజనానికి అంత ఖర్చు అవుతుంటే ఆల్పాహారంతోపాటు రెండు పూటలా భోజనానికి కలిపి ఆస్పత్రిలోని రోగులకు ఇచ్చే మొత్తం చార్జీ రూ.39, ఇక హైప్రోటీన్ పేరిట రోగులకు ఇచ్చే చార్జీ కూడా రూ.56రే. ఈ మొత్తంలో ఏరకంగా కూడా డైట్ జాబితాలో పదార్థాల్ని పెట్టడం సాధ్యం కాదు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం

జిల్లాలోని పెద్దాస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవ కింద హైప్రోటీన్ డైట్ అందడం లేదని కలెక్టర్ ప్రద్యుమ్న దృష్టికి తీసుకెళ్లాం. రుయా, మెటర్నిటీ ఆస్పత్రుల సూపరింటెండెంట్లు చొరవ తీసుకుని సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవ కింద సేవలు పొందుతున్న రోగులకు రోజుకు రూ.100 విలువైన పోషకాహారం అందించాలి.

-హర్ష, కో-ఆర్డినేటర్, ఎన్టీఆర్ వైద్య సేవ, చిత్తూరు

కమీషన్ల బెడద :

పెద్దాస్పత్రుల్లో డైట్ ఫుడ్ కాంట్రాక్టర్లకు కమీషన్ల బెడద తప్పడం లేదు. ప్రభుత్వం ఇస్తున్న ఛార్జీల్లో మెనూ అమలు చేయలేక కోతలు విధించాల్సిన పరిస్థితి నెలకొంది. రోగులకు డైట్ ప్రకారం పెట్టకున్నా, పెట్టినట్టు బిల్లులు మంజూరు కావాలన్నా అధికారులను ప్రసన్నం చేసుకోవడం తప్పనిసరి. దీంతో డైట్ కాంట్రాక్టర్లు అధికారులకు కమీషన్లు ఇచ్చుకోకతప్పడం లేదు.

రోగులకు ఇచ్చే డైట్ ఫుడ్ చార్ట్

ఆహారం	సాధారణ	హైప్రొటీన్	ఎన్టీఆర్ వైద్య సేవ (రుయాలో లేదు)	జేఎస్ఎస్‌కె పథకం (రుయాలో లేదు)
చట్నీతో ఇడ్లీ	3	3	చట్నీతో ఉప్మా	చట్నీతో ఉప్మా
పాలు	150 మి.లీ	200మి.లీ	–	150మి.లీ
అన్నం	800గ్రా	800గ్రా	660గ్రా	450గ్రా
సాంబారు	200మి.లీ	200 మి.లీ	200 మి.లీ	200మి.లీ
కూర	150గ్రా	150గ్రా	150గ్రా	150గ్రా
రసం	0	0	200మిలీ	0
మజ్జిగ	200.మి.లీ	పెరుగు 150గ్రా	పెరుగు 180గ్రా	180గ్రా
ఉడకపెట్టిన గుడ్డు	1	1	1	1
పప్పు	0	100గ్రా	120గ్రా	125గ్రా
అరటిపండు	1	1	0	1

తిరుపతి నుంచి బయల్దేరే రైళ్లు (ప్రతిరోజూ)

రైలునం.	రైలు పేరు(ప్యాసింజర్)	రాక	పోక
77269	తిరుపతి–కాట్పాడి	–	02.45
56041	తిరుపతి–పాండిచ్చేరి	–	04.25
66022	తిరుపతి–చెన్నై	–	05.10
57274	తిరుపతి–హుబ్లీ	–	06.05
77261	తిరుపతి–కాట్పాడి	–	07.00
57475	తిరుపతి–గుంతకల్	–	08.15
77267	తిరుపతి–కాట్పాడి	–	11.00
66033	చెన్నై–తిరుపతి–నెల్లూరు	–	11.25
57639	గుంతకల్–తిరుపతి–గుంటూరు	–	15.15
57411	గూడూరు–తిరుపతి–గూడూరు	13.00	13.45
77265	కాట్పాడి–తిరుపతి	13.05	13.40
56214	తిరుపతి–మైసూర్	–	21.10
57477	తిరుపతి–గుంతకల్	–	22.30
ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లు			
16204	గరుడాద్రి ఎక్స్‌ప్రెస్	05.35	06.45
16054	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	9.35	10.00
17480–82	తిరుపతి–పూరి–బిలాస్‌పూర్	–	10.35
17405	కృష్ణా ఎక్స్‌ప్రెస్	–	05.25
17210	శేషాద్రి ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు వైపు)	5.25	05.30
22615	కోయంబత్తూరు–యశ్వంత్‌పూర్–తిరుపతి	–	14.50
16381	ముంబాయి–కన్యాకుమారి	14.55	15.05
17430	రాయలసీమ ఎక్స్‌ప్రెస్	–	16.25
12763	పద్మావతి ఎక్స్‌ప్రెస్	–	17.00
16058	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	17.35	17.50
12733	నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్	–	18.25
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ వైపు)	18.30	18.35
17401	నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	–	19.40
17209	శేషాద్రి ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వైపు)	17.55	18.00
17415	హరిప్రియ ఎక్స్‌ప్రెస్	–	21.00
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	–	20.30
12626	కేరళ ఎక్స్‌ప్రెస్	20.48	20.50
12863	హౌరా–యశ్వంత్‌పూర్	23.45	23.50

విచారణ కౌంటర్ ఫోన్ నెంబర్లు 0877-2251131, 2253380

ఎస్వీ జూలో వృద్ధ సింహం మృతి



తిరుపతి మంగళం: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో వయసుడిగిన అన్వర్ అనే వృద్ధ సింహం గురువారం మృతి చెందింది. 2006వ సంవత్సరంలో రాజస్థాన్‌లోని జంబో సర్కస్ నుంచి ఈ సింహాన్ని అప్పట్లో ఎస్వీ జూకు తీసుకొచ్చారని జూ క్యూరేటర్ వై.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అప్పుడు దాని వయసు 19సంవత్సరాలన్నారు. 11 సంవత్సరాలుగా ఎస్వీ జూలో సహజ సిద్ధమైన వాతావరణంలో అన్వర్ పెరిగిందని పేర్కొన్నారు. 16 నుంచి 18 సంవత్సరాలు జీవించాల్సిన ఆ సింహం 30 సంవత్సరాల వరకు జీవించిందని తెలిపారు.

పిల్లలకు జననం ఇచ్చిన రెండు జంతువులు..

ఎస్వీ జూలోని అడవి దున్న ఒక పిల్లకు జన్మనివ్వగా, రేసుకుక్క మరో నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. అరుదుగా పిల్లలకు జన్మనిచ్చే అడవిదున్న, రేసుకుక్క జూలో ఐదు పిల్లలకు జన్మనివ్వడం ఆనందంగా ఉందని క్యూరేటర్ తెలిపారు. జూలో అధునాతన జంతువుల ఉత్పత్తి జరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు.

నిరసనల మధ్య జన్మభూమి



స్వచ్ఛాంధ్రపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

తిరుపతి తుడా: నగరంలో 5వ విడత జన్మభూమి –మా ఊరు మూడో రోజు నిరసనల మధ్య నిర్వహించారు. గురువారం 3 డివిజన్ పార్వతీపురం, 13వ డివిజన్ న్యూ ఇందిరానగర్, 23వ డివిజన్ బాలాజీ కాలనీ, 33వ డివిజన్ స్కాంవెంజర్స్ కాలనీ, 43వ డివిజన్ సప్తగిరి నగర్ ప్రాంతాల్లో జన్మభూమి సభలను నిర్వహించారు. అధికారులకు అక్కడక్కడా నిరసనలు తప్పడం లేదు. తాము ప్రతి జన్మభూమి సభల్లో ధరఖాస్తు చేస్తున్నా ఇప్పటి వరకు పెన్షన్, రేషన్ కార్డులు అందడంలేదని మరి కొంత మంది అసహనం వ్యక్తం చేశారు. న్యూ ఇందిరానగర్‌లో జరిగిన సభలో అధికార పార్టీ నేతలను వేదిక పైకి వరుసపెట్టి పిలవడంతో స్థానిక మహిళ అభ్యంతరం వ్యక్తం చేశారు. స్కావెంజర్ కాలనీలో జరిగిన సభలో మహిళలు పెన్షన్, రేషన్ కార్డులు ఇవ్వడంలేదని నిరసన వ్యక్తం చేశారు. అధికారులు నగరంలో స్వచ్ఛాంధ్ర, బహిరంగ విసర్జన నిషేధంపై ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా చైర్మన్ నరసింహాయాదవ్, కమిషనర్ హరికిరణ్, డిప్యూటీ కమిషనర్ బాలస్వామి, ఎంఈ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి కోసం ఆయుర్వేద వైద్యుల వినతి

తిరుపతి (అలిపిరి) : ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ఆయూష్ డాక్టర్ల అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.హరీష్ మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) బిల్లును ఆయుర్వేద వైద్యులు స్వాగతిస్తున్నారని తెలిపారు. బ్రిడ్జి కోర్సు ద్వారా అల్లోపతి వైద్యం చేసే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. 2008 నుంచి ఆయుర్వేద విద్యార్థులకు స్టైఫండ్ మంజూరు కాలేదన్నారు. 2003 నుంచి ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో ఆయుర్వేద వైద్యులు నిరుద్యోగంతో అలమటిస్తున్నారని చెప్పారు. దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కెదార్‌నాథ్, శివకుమార్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

బలిజ సంఘం నేతకు అభినందనలు

తిరుపతి అర్బన్: రెండేళ్లుగా నగరంలో కాపు ఉద్యమానికి ఊతమిస్తూ కార్యక్రమాలు చేపడుతున్న తిరుపతి బలిజ సంఘం ఉపాధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్‌కు కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అభినందనలు తెలిపారు. కాపు ఉద్యమంలో భాగంగా కిషోర్ నగర నాయకుడు బండ్ల లక్ష్మీపతితో కలసి చేపడుతున్న ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు భయపడకుండా కాపు ఉద్యమానికి సహకరిస్తున్న కిషోర్ లాంటి యువకులు ముందుకు రావాలని పద్మనాభం కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల గజేంద్ర ప్రసాద్, ముద్రనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత ప్రదర్శన

తిరుపతి కల్చరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజుల క్రితం సింధూర కల్యాణ మండపంలో ప్రారంభమైన లేపాక్షి కాటన్, సిల్క్ ఫ్యాబ్ చేనేత వస్త్ర ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రదర్శనలో సంస్కృతి, సంప్రదాయాలకు మార్గదర్శకమైన చేనేత వస్త్రాలు, హస్తకళా వస్తువుల సరికొత్త డిజైన్లు చూపరులను కట్టిపడేస్తున్నాయి. ఈ వస్త్ర ప్రదర్శన ఈనెల 11వ తేదీ వరకు ఉంటుందని నిర్వాహకులు లేపాక్షి ఎంపోరియం మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శించే ఈ లేపాక్షి కాటన్, సిల్క్ ఫ్యాబ్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



ప్రదర్శనలో ఆకట్టుకుంటున్న బొమ్మలు

తిరుపతిలో హైకోర్టును ఏర్పాటు చేయాలి

తిరుపతి అన్నమయ్య సర్కిల్ : తిరుపతిలో రాష్ట్ర హైకోర్టును ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రజలు రాష్ట్ర రాజధానిని కోల్పోయామని, కనీసం హైకోర్టునైనా తిరుపతిలో నిర్మించాలన్నారు. పలు రాష్ట్రాలలో హైకోర్టు ఒక ప్రదేశంలో, రాజధాని మరో ప్రాంతంలో ఉంటున్నాయన్నారు. సీఎం చిత్తూరు జిల్లా వాసి అయినా జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. కనీసం హైకోర్టునైనా తిరుపతిలో నిర్మించి పుట్టిన రుణం తీర్చుకోవాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు యార్లగోపి, పార్థసారథి, మురళి, దేవకుమార్, హేమంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి

నేడు పెన్షనర్స్ నూతన భవన ప్రారంభోత్సవం



ప్రసంగిస్తున్న గురురాజారావు

తిరుపతి అన్నమయ్య సర్కిల్: రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనాన్ని శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తున్నట్టు జిల్లా పెన్షనర్ల సంఘం కార్యదర్శి గురురాజారావు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి బాలాజీ కాలనీలోని అమిత్ నగర్ (ఎల్ఐసీ బిల్డింగ్‌ఎదురుగా)లో రూ.30లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మించామన్నారు. పూర్తిగా రిటైర్డ్ ఉద్యోగుల విరాళాలలతోనే దీనిని కట్టించామన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీలు వరప్రసాద్, శివప్రసాద్, మంత్రి అమరనాథరెడ్డి, ఎమ్మెల్యే సుగుణమ్మ, శాసనమండలి సభ్యులు వై.శ్రీనివాసులురెడ్డి, తుడా చైర్మన్ నరసింహ యాదవ్, టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, కమిషనర్ హరికిరణ్ హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో పెన్షనర్ల సంఘం సభ్యులు తిరుపతి పట్టణ కార్యదర్శి బాలాజీ, సిద్దయ్య, బాలసుబ్రమణ్యం, శంకర్, జయరామ్, చిన్నబ్బ, లక్ష్మణరావు, రమణ పాల్గొన్నారు.

23న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



విలేకరులతో మాట్లాడుతున్న సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలు

తిరుపతి కల్చరల్: స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మురళి పిలుపునిచ్చారు. గురువారం సీఐటీయూసీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పని చేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వారికి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శనలు, ధర్నాలలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు నాగమణి, ఏఐటీయూసీ నాయకులు ఎన్ డీ.రవి, శ్రీరాములు పాల్గొన్నారు.

నేడు టెక్‌ఫెస్ట్

తిరుపతి అన్నమయ్య సర్కిల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యామండలి, జేఎన్‌టీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చదలవాడ రమణమ్మ కళాశాలలో టెక్‌ఫెస్ట్ నిర్వహించనున్నట్టు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మల్లికార్జునయ్య తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెక్‌ఫెస్ట్‌లో ఇంజినీరింగ్ మోడల్స్ ప్రదర్శన, పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ ప్రొఫెసర్ శివకుమార్, డాక్టర్ త్రిమూర్తులు, నాగమునెయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ కమర్షియల్ ఏటీఎంగా జయచంద్ర



తిరుపతి సిటీ: తిరుపతి ఆర్టీసీ కమర్షియల్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (ఏటీఎం)గా జి.జయచంద్ర గురువారం ఆర్ఎం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన పీలేరు డిపో మేనేజర్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ ఏటీఎంగా పనిచేసిన సురేష్‌బాబు సత్యవేడు డిపో మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు. నూతన ఏటీఎం జయచంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం ఆర్టీసీ కొరియర్ అండ్ పార్సిల్ రవాణా సేవలను అందించాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. అన్ని కేంద్రాల్లో ఆన్‌లైన్ విధానం ద్వారా కార్గో సేవలను మరింతగా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రోజుకు రూ.1.50 లక్షలకు పైగా పార్సిల్, కొరియర్ సర్వీసు ద్వారా ఆదాయం చేకూరుతోందన్నారు.

ప్రాజెక్ట్ ఫెలోకు 8న ఇంటర్వ్యూ

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీఆర్ట్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగంలో యూజీసీ ప్రాజెక్ట్ ఫెలోగా పనిచేయడానికి అర్హులకు ఈ నెల 8న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆ ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రసాయన శాస్త్ర విభాగంలో పీజీ ప్రథమ శ్రేణిలో పాసైనవారు అర్హులని సూచించారు. అభ్యర్థులు మధ్యాహ్నం 3 గంటలకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

రైల్ కల్యాణ మండపాన్ని తరలించొద్దు



రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న సంఘ్ నేతలు

తిరుపతి అర్బన్: తిరుపతి, సీఆర్ఎస్, చంద్రగిరి రైల్వే ఉద్యోగులు, కార్మికులకు సౌకర్యవంతంగా తిరుపతిలో నిర్వహిస్తున్న రైల్ కల్యాణమండపాన్ని ఇతర ప్రాంతాలకు తరలించరాదని రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు సంఘ్ -1 కార్యదర్శి కెబికె రాజు, సంఘ్ -2 కార్యదర్శి కె.సుబ్బరాయుడు గురువారం రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కల్యాణమండపం ద్వారా రైల్వే ఉద్యోగులు, కార్మికుల మాస, వార్షిక సమావేశాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కల్యాణ మండపాన్ని రూ.20లక్షలతో చేపట్టిన ఆధునీకరణ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. కొందరు అధికారుల తప్పుడు సమాచారంతో రైల్ కల్యాణ మండపాన్ని ఇతర విభాగాలకు తరలించేందుకు చేపట్టనున్న చర్యలను తక్షణం నిలిపివేయాలని జీఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన జీఎం ఉద్యోగుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిష్కరించాలని డీఆర్ఎంకు సూచించారు.

రిజర్వేషన్ భవనాలు కూల్చి పార్కింగ్

తిరుపతి మెయిన్ రైల్వే స్టేషన్‌లో దక్షిణం వైపు పార్కింగ్ స్థలాలతో పాటు ప్రస్తుత రైల్వే రిజర్వేషన్ కార్యాలయ భవనాలను కూల్చి మరిన్ని వాహనాలకు పార్కింగ్‌స్థలాలను ఏర్పాటు చేస్తామని రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఆయన గురువారం తిరుపతి రైల్వేస్టేషన్‌లో మీడియాతో మాట్లాడారు. గోవిందరాజస్వామి గుడి వరకు ఉన్న ప్రైవేటు భవనాలు, వాణిజ్య సముదాయాల స్థలాలను మున్సిపల్ అధికారులతో పరిశీలించి వాటి స్థానంలో కూడా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. తిరుచానూరు రైల్వే టర్మినల్ పనులను చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. తిరుపతి – కాట్పాడి మార్గంలో రెండవలైన్ నిర్మాణ పనులకు రూ.843 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి రైల్వే బోర్డుకు పంపినట్లు జీఎం పేర్కొన్నారు. తిరుపతి సంపూర్ణ రైల్వే అభివృద్ధి 2021 నాటికి పూర్తవుతుందన్నారు. ఐఆర్ఎస్‌డీసీఎల్ ఉపాధ్యక్షుడు రాకేష్‌గోయల్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎం.గుణశేఖర్, జీఎంపీఏస్ నీలకంఠారెడ్డి, గుంతకల్ డీఆర్ఎం విజయప్రతాప్‌సింగ్, రైల్వే డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, సీనియర్ డీసీఎం రాకేష్, ఆర్పీఎఫ్ ఎస్పీ ఏలీషా, స్టేషన్ మేనేజర్ సుభోద్‌మిత్ర తదితరులు పాల్గొన్నారు.

గణిత మేధావులను తీర్చిదిద్దండి



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న విజయభాస్కర్‌రావు

యూనివర్సిటీక్యాంపస్: గణితం జీవితంలో ముఖ్యమైందని ఎస్వీయూ రీసెర్చ్‌డీన్ విజయభాస్కర్‌రావు పేర్కొన్నారు. ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో గురువారం గణిత పండుగ నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన విజయభాస్కర్‌రావు మాట్లాడుతూ గణితం నేర్చుకున్నప్పుడే జీవితంలో విజయం సాధించగలరన్నారు. విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలతో ప్రదర్శన నిర్వహించారు. గణిత అవధానం నిర్వహించారు. వేదిక్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ విశ్వనాథ్, ఎస్వీయూ మ్యూజియం డైరెక్టర్ రంగనాథ్ పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన వద్దు: విద్యార్థులు బహిరంగ మలవిసర్జన చేయవద్దని ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు సూచించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

ఆర్జేడీ ఆకస్మిక తనిఖీలు



ర్యాలీని ప్రారంభిస్తున్న పాఠశాల విద్య ఆర్జేడీ బి.ప్రతాప్‌రెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతిలోని ఎస్పీజేఎన్ఎం నగరపాలక ఉన్నత పాఠశాలను గురువారం పాఠశాల విద్య ఆర్జేడీ బి.ప్రతాప్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాం తదితర వాటిని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో సమావేశమై పబ్లిక్ పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం అవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఓడీఎఫ్ ర్యాలీని ప్రారంభించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకూడదంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. తిరుపతి డీవైఈఓ ప్రసాద్, ఓడీఎఫ్ కో–ఆర్డినేటర్ రమేష్‌బాబు, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు వి.హరిప్రసాద్ రెడ్డి రూపొందించిన 2018 క్యాలెండర్‌ను వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం రాత్రి కలికిరిలో ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థి నాయకులు మురళీధర్, హేమంత్‌కుమార్ రెడ్డి, సుధీర్, ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు. -యూనివర్సిటీక్యాంపస్

ఉచిత శిక్షణ తరగతులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీవైఎఫ్ఐ, యూటీఎఫ్ నేతలు

తిరుపతి కల్చరల్: డీవైఎఫ్ఐ, యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 11న టెట్, డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జయచంద్ర తెలిపారు. డీవైఎఫ్ఐ కార్యాలయంలో టెట్, డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతుల పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త కేఏస్. లక్ష్మణ్‌రావు నేతృత్వంలో రామతులసీ కల్యాణ మండపంలో ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. అన్ని రకాల సబ్జెక్ట నిపుణులు హాజరవుతారని పేర్కొన్నారు. అభ్యర్థులకు 300 పేజీల సైకాలజీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9491311169, 9701858041లను సంప్రదించాలని సూచించారు. డీవైఎఫ్ఐ నాయకులు సందీప్, సుమన్, నరేంద్ర, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాలరెడ్డి, సహాయ అధ్యక్షురాలు నిర్మల పాల్గొన్నారు.

యువత మార్గదర్శకులు కావాలి



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ముక్తేశ్వరరావు

తిరుపతి కల్చరల్: యువత సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక, ఆధ్యాత్మిక విలువలను అలవర్చుకుని నవ సమాజ నిర్మాణానికి మార్గదర్శకులు కావాలని టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి ఎన్. ముక్తేశ్వరరావు పిలుపునిచ్చారు. అర్జున్ గ్రూప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐఐటీ విద్యార్థుల్లో పోటీతత్వం పెంచాలనే సంకల్పంతో ఇటీవల కాన్సన్‌ట్రేషన్ ఎన్హాన్స్‌మెంట్ కాంటెస్ట్ నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానోత్సవం గురువారం మహతి కళాక్షేత్రంలో జరి గింది. కార్యక్రమానికి ముక్తేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జీవితంలో ఏదైనా విజయం సాధించడానికి ఏకాగ్రత, క్రమశిక్షణ ప్రధానమన్నారు. విద్యార్థులు విజయాల బాటలో పయనించేందుకు అవసరమైన విధానాలను చక్కటి కథల ద్వారా వివరించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, నారాయణ కళాశాల డీన్ ఎ.శ్రీనివాసరావు, ట్రస్ట్ నిర్వాహకులు వైపీ. జయంత్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధుల సంక్షేమానికి కృషి



సదస్సులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ

తిరుపతి సెంట్రల్: అంధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇప్పటికే అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు తిరుపతి అంధుల శరణాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా చైర్మన్ నరసింహ యాదవ్‌తో పాటు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కందారపు మురళీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తుడా చైర్మన్ నరసింహ యాదవ్, ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ అంధుల సంక్షేమం కోసం ఎవరూ పోరాటాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. అంతకంటే ముందుగా కందారపు మురళీ మాట్లాడుతూ అంధుల సంక్షేమంలో ప్రభుత్వం కళ్లుండి చూడలేని గుడ్డితనంతో వ్యవహరిస్తోందన్నారు. ఆఖరుకు తిరుమలలో దేవుని దర్శనం కూడా కల్పించలేని దుస్థితిలో టీటీడీ ఉందని, దళిత గోవిందం తరహాలో విజువలీ చాలెంజ్డ్ గోవిందం పేరుతో అంధులకు స్వామి దర్శనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎపీసీ ఎంవీఎస్ స్వామి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల హృదయాలలో నిలిచిపోయారని గుర్తుచేశారు.

చెవిరెడ్డి తరహాలో ఆదుకోవాలి

లూయిస్ బ్రెయిలీ కమిటీ సభ్యులు చిట్టిబాబు మాట్లాడుతూ గతంలో తుడా చైర్మన్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అంధుల ఆశ్రమ భవన నిర్మాణానికి సాయం చేశారని గుర్తు చేసుకున్నారు. అదే స్థాయిలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వ పెద్దలు చేయాలని ఆయన కోరారు. నవజీవన్ ఆశ్రమం అధినేత శ్రీధరాచార్యులు, మైనార్టీ విభాగం అధ్యక్షుడు ప్రవీణ్, పొన్నాల సుధాకర్‌రెడ్డి, లూయిస్ బ్రెయిలీ కమిటీ సభ్యులు చలపతి పాల్గొన్నారు.

అలరించిన అంధుల సంగీత విభావరి

తిరుపతి కల్చరల్: నక్షత్ర వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిరంలో గురువారం నిర్వహించిన అంధుల సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. అంధులైన గాయకులు వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ సేవలను గుర్తుచేసుకుంటూ ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. అంధుల మానసిక స్థైర్యాన్ని చాటుతూ చేసిన గానం శ్రోతలను అబ్బురపరిచింది. ఆధ్యాత్మిక భావాన్ని చాటుతూ అదివో అల్లదివో..., కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు..., నిగమ, నిగమ అంటూ సుమధురంగా గానం చేసిన భక్తి గీతాలు శ్రోతలను రంజింపజేశాయి. వీరికి కీబోర్డుపై మహేష్, తబలాపై సిద్ధు, రిథమ్ ప్యాడ్‌పై శశిధర్ చక్కటి సహకారం అందించి రక్తి కట్టించారు. సమితి అధ్యక్షుడు యు.రాజు, కార్యదర్శి ఎ.వెంకటరమణ, కేవీ.రమణ, వి.రమణమ్మ, హర్షవర్ధన్, ప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర




ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు


ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..


నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..


అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు


అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..


ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

ఆశీర్వచనం


కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..


ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు


జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా


కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా


అన్నతో కరచాలనం చేయాలని..

నవ వసంతం


ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు


అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే


పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం


పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట


దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత


Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం